

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 22, మే 2026 16 పేజీలు






# పరంపర నృత్య ప్రదర్శనలు అద్భుతం...

గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రశంసలు..

కళాకారులను అభినందించిన గవర్నర్ దంపతులు

హాజరైన కంచి పీఠాధిపతి, మంత్రి శ్రీధర్ బాబు



16లో







# పుష్కర ఘాట్ల వద్ద నమస్తే శారదే దేవి

వైభవంగా ప్రారంభమైన

సరస్వతి అంత్య పుష్కరాలు

పవిత్ర సంగమంలో తొలి స్నానం

ఆచరించిన ప్రముఖులు

ముప్పైమూడు కోట్ల దేవతల

సాక్షిగా వేడుకలు

భక్తులతో కిక్కిరిసిన ఘాట్లు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

2లో

**మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త :** సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు ఉదయం 5:43 గంటలకు పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య తొలి పుష్కర స్నాన ఘట్టం నిర్వహించబడింది. వేద మంత్రాల మధ్య ప్రముఖుల పుణ్యస్నానాలు మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు పవిత్ర నదిలో తొలి పుష్కర స్నానం ఆచరించి, నదీ మాతకు ప్రత్యేక పూజలు సమర్పించారు.



# వామ్మో... వడగాలులు

కర్ఫ్యూను తలపిస్తున్న రహదారులు

గృహాలకే పరిమితమైన జనం

అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సూచనలు

కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు

అందుబాటులో మొబైల్ నెంబర్లు

మూగజీవాల దాహం తీర్చేందుకు నీటి తొట్లు ఏర్పాటు చేయాలి

మరో నాలుగు రోజులు నిప్పుల కొలిమి

కొద్ది రోజులుగా తీవ్ర ఎండలు, ఉక్కపోతతో జనం బెంబేలెత్తుతున్నారు. ఎండలు, ఉక్క పోత తట్టుకునే చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో గురువారం తీవ్ర వడగాలులు వీయడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. వడగాల్పులకు తట్టుకోలేక గృహాలకే పరిమితమయ్యారు.

2లో



# క్రషర్ కాలుష్యం కాటేస్తోంది...

బ్లాస్టింగ్‌లతో గ్రామాలపై మృత్యు మేఘాలు..

ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు

దుమ్ము మబ్బుల్లో మునిగిన మహ్మద్ గౌస్‌పల్లి

పిల్లలు, వృద్ధులు శ్వాస తీసుకోలేని దుస్థితి

ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు

కాలుష్య నిబంధనలు తుంగలో తొక్కుతున్న క్వారీ నిర్వాహకులు

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని మహ్మద్ గౌస్‌పల్లి, కటాక్షపురం గ్రామాలు క్రషర్ బ్లాస్టింగ్‌లతో నరకయాతన అనుభవి స్తున్నాయి. గ్రామ శివారులో కొనసాగుతున్న రాతి క్వారీ పేలుళ్లతో భారీగా ఎగిసిపడుతున్న దుమ్ము, దుర్వాసనతో కూడిన పొగ గ్రామాలను పూర్తిగా కమ్మేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో

# వామ్మో... వడగాలులు

కర్ఫ్యూను తలపిస్తున్న రహదారులు

గృహాలకే పరిమితమైన జనం

అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కలెక్టర్లు సూచనలు

కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు

అందుబాటులో మొబైల్ నెంబర్లు

మూగజీవాల దాహం తీర్చేందుకు నీటి తొట్లు ఏర్పాటు చేయాలి

మరో నాలుగు రోజులు నిప్పుల కొలిమి

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

కొద్ది రోజులుగా తీవ్ర ఎండలు, ఉక్కపోతతో జనం బెంబేలెత్తుతున్నారు. ఎండలు, ఉక్క పోత తట్టుకునే చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో గురువారం తీవ్ర వడగాలులు వీయడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. వడగాల్పులకు తట్టుకోలేక గృహాలకే పరిమితమయ్యారు. ఉదయం 9 గంటల నుండి వడగాలులు ప్రారంభమయ్యాయి. వాహనాలపై ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. తీవ్ర వేడితో వీచిన గాలులు జనజీవనాన్ని స్తంభింపజేశాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చినవారు అక్కడే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎండ వేడిమి తగ్గిన తర్వాత ఇంటి ముఖం పట్టారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేందుకు భయాందోళన చెందారు. ప్రయాణాలను నిలిపి వేసుకున్నారు. ఎండ వేడిమికి వడగాలులకు వెళ్లలేక ప్రజలు తమ పనులను వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్న సమయంలో గ్రామాల్లో వీధులన్నీ కర్ఫ్యూను తలపించాయి. పట్టణాల్లో సైతం రహదారులపై ప్రయాణించడానికి ప్రజలు సాహసించలేదు. ఎక్కువ శాతం ప్రజలు గృహాలకు, ఉద్యోగస్తులు కార్యాలయాలకే పరిమితమయ్యారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత తిరిగి ప్రయాణాలను ప్రారంభించారు. మరో నాలుగు ఐదు రోజులపాటు వడగాల్పులు, తీవ్ర ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో ప్రజలంతా అప్రమత్తమయ్యారు. అందుకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎండలు, వడగాలులు తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు తీవ్రంగా ఉండటం వడగాలులు వీస్తుండడంతో ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సరిపడా ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రులలో వైద్య ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. వడదెబ్బ సోకి ఆసుపత్రులకు వచ్చే వారికి వెంటనే తగిన వైద్య సహాయం అందించి ఇబ్బందులు కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చే చర్యలు తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ద్వారా పరిస్థితిని సమీక్షిస్తూ



ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూస్తున్నారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు జిల్లాల్లో 46 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు పేర్కొన్నారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని దాహం వేయకపోయినా తరచుగా నీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు తాగాలని ఓఆర్ఎస్ లవణాల మిశ్రమాన్ని తీసుకోవడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని కలెక్టర్లు సూచించారు. బయటకు వెళ్లేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలని తలకు టోపీ, రుమాలు లేని పక్షంలో గొడుగు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. మొబైల్ నెంబర్లను అందుబాటులో ఉంచి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతము వడగాలులు వీస్తున్న నేపథ్యంలో వరి కొయ్యలకు నిప్పులు పెట్టకుండా వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు దృష్టి సారించారు. గాలులు వస్తున్న సందర్భంలో వరి కొయ్యలకు నిప్పు పెడితే మంటలు వ్యాపించి అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది. ఆస్తి నష్టం కూడా జరుగుతుంది. ఈ క్రమంలో మండల స్థాయిలో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయిలో కూడా అధికారులు అప్రమత్తమై వరి కొయ్యలకు నిప్పులు పెట్టే వారిపై దృష్టి సారించారు. అవసరమైతే కేసులు పెట్టేందుకు కూడా పోలీసులు వెనకాడని పరిస్థితి. తీవ్ర ఎండల నేపథ్యంలో మూగజీవాలు దాహంతో అల్లాడుతున్నాయి. మేత మేసే నిమిత్తం గ్రామాల వెలుపల వ్యవసాయ భూముల్లోకి పశువులను వదిలేస్తున్నారు. నీరు దొరకక పశువులు దాహంతో అల్లాడుతున్నాయి. మూగజీవాల దాహం తీర్చేందుకు నీటితొట్లను నిర్మించాలని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న నీటితొట్లను వినియోగంలోకి తేవాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈనెల 25 నుండి రోహిణి కార్తె ప్రవేశించనున్న నేపథ్యంలో ఎండలు మరింత తీవ్రం కానున్నందున మూగజీవాలు దాహార్తి నుండి బయటపడేందుకు నీటితొట్ల ఏర్పాటు అవసరమని రైతుల పేర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూగజీవాలపై దయ చూపాల్సిన అవసరం ఉన్నందున గ్రామాల్లో నీటి తొట్లు నిర్మించి పశువుల దాహార్తిని తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉన్న నీటి తొట్లను వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



# పుష్కర ఘాట్ల వద్ద నమస్తే శారదే దేవి అంటూ మార్మోగిన స్మరణ....

వైభవంగా ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలు

పవిత్ర సంగమంలో తొలి స్నానం ఆచరించిన ప్రముఖులు

ముప్పైమూడు కోట్ల దేవతల సాక్షిగా వేడుకలు

భక్తులతో కిక్కిరిసిన ఘాట్లు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

**మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త :** సరస్వతి అంత్య పుష్కరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పుష్కరాల తొలి రోజు ఉదయం 5:43 గంటలకు పవిత్ర త్రివేణి సంగమ క్షేత్రంలో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య తొలి పుష్కర స్నాన ఘట్టం నిర్వహించబడింది. వేద మంత్రాల మధ్య ప్రముఖుల పుణ్యస్నానాలు మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములు పవిత్ర నదిలో తొలి పుష్కర స్నానం ఆచరించి, నదీ మాతకు ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ పుణ్యస్నాన మహోత్సవంలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుశైలజా రామయ్యార్ దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొని పవిత్ర స్నానాలు ఆచరించారు. వీరితో పాటు భూపాలపల్లి, రంగారెడ్డి నియోజక వర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి కూడా పుష్కర స్నానాలు చేసి నదికి హారతి ఇచ్చారు. పుష్కరాల ప్రారంభ దినం కావడంతో తెల్లవారుజాము నుంచే భారీ సంఖ్యలో భక్తులు పవిత్ర క్షేత్రానికి తరలివచ్చారు. నమస్తే శారదే దేవి అంటూ భక్తులు చేసిన స్మరణలతో ఘాట్లన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాల కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టింది. సమన్వయంతో యంత్రాంగం పనులు భక్తుల రద్దీని తట్టుకునేలా భారీ భద్రత, నిరంతర పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా, అత్యవసర వైద్య సేవలు మరియు ప్రత్యేక రవాణా సదుపాయాలను సిద్ధం చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు అత్యంత సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా తెలిపారు.



# క్రషర్ కాలుష్యం కాటేస్తోంది..

బ్లాస్టింగ్‌లతో గ్రామాలపై మృత్యు మేఘాలు..

ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు

దుమ్ము మబ్బుల్లో మునిగిన మహ్మద్ గౌస్‌పల్లి.

పిల్లలు, వృద్ధులు శ్వాస తీసుకోలేని దుస్థితి

ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు..

కాలుష్య నిబంధనలు తుంగలో తొక్కుతున్న క్వారీ నిర్వాహకులు.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని మహ్మద్ గౌస్‌పల్లి, కటాక్షపురం గ్రామాలు క్రషర్ బ్లాస్టింగ్‌లతో నరకయాతన అనుభవిస్తున్నాయి. గ్రామ శివారులో కొనసాగుతున్న రాతి క్వారీ పేలుళ్లతో భారీగా ఎగిసిపడుతున్న దుమ్ము, దుర్వాసనతో కూడిన పొగ గ్రామాలను పూర్తిగా కమ్మేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నిర్వహించిన బ్లాస్టింగ్‌తో గ్రామమంతా దుమ్ము మబ్బులా మారిపోయిందని, గంటల తరబడి ఊపిరి పీల్చుకోవడమే కష్టమైందని గ్రామస్తులు చెబుతున్నారు.

## బ్లాస్టింగ్‌ల భయాందోళనలో వణుకుతున్న గ్రామాలు..

క్వారీలో బోర్ బ్లాస్టింగ్‌లు నిర్వహించే సమయంలో ఎలాంటి భద్రతా చర్యలు పాటించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముందస్తు హెచ్చరికలు లేకుండానే పేలుళ్లు జరుపుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలో ఉన్నా, బయటకు వచ్చినా దుమ్మే కనిపిస్తోందని, తలుపులు మూసుకున్నా ఇళ్లలోకి దుమ్ము చొరబడుతోందని మహిళలు వాపోతున్నారు.

## రోగాల బారిన పడుతున్న చిన్నారులు, వృద్ధులు

బ్లాస్టింగ్‌ల వల్ల వెలువడుతున్న దుమ్ము, విషపూరిత వాసనలతో గ్రామంలో ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దగ్గు, శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు అధికమయ్యాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "పిల్లలు రాత్రంతా దగ్గుతో బాధపడుతున్నారు.. ఊపిరి పీల్చుకోవడమే కష్టమైంది" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దుమ్ముతో కప్పేస్తున్న పంటలు.. ఆందోళనలో రైతులు

క్వారీ నుంచి ఎగిసిపడుతున్న దుమ్ము ప్రభావం వ్యవసాయంపై కూడా తీవ్రంగా పడుతోందని రైతులు చెబుతున్నారు. పంటలపై దుమ్ము పొర కప్పుకోవడంతో మొక్కల పెరుగుదల మందగిస్తోందని, దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇళ్ల పైకప్పులు, నీటి ట్యాంకులు, చెట్లు, పంట పొలాలు అన్నీ దుమ్ముతో నిండిపోతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## ఫిర్యాదులు చేసినా కదలని యంత్రాంగం.

సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. కాలుష్య నియంత్రణ నిబంధనలను బేఖాతరు చేస్తూ క్వారీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. "ప్రతి బ్లాస్టింగ్‌తో మా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నాం.. అధికారులు ఒక్కసారి వచ్చి పరిస్థితి పరిశీలిస్తే అసలు దుస్థితి తెలుస్తుంది" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## భరించలేని దూళి, దుర్వాసన తో రోగాల బారిన పడుతున్నాం. గోరంటల రాజేందర్, మమ్మద్ గౌస్ పల్లి గ్రామస్తుడు.



కటాక్షపూర్ మమ్మద్ గౌస్ పల్లి గ్రామాల మధ్యలో ఉన్న క్రషర్ లో అనధికారిక పేర్ల వలన వచ్చే దుమ్ము వాసన తో గ్రామంలో ఉన్న పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారు. గురువారం భారీ బ్లాస్టింగ్ చేపట్టడంతో గంటసేపు దుమ్ము గ్రామాన్ని కప్పి వేయడం, గ్రామం మొత్తం దుర్గంధం వాసన గ్రామస్తులను కిరిబిక్కిరి చేసింది.

## అనధికారిక బ్లాస్టింగ్ చేస్తున్న క్రషర్ పై చర్యలు తీసుకోవాలి. పసుల కార్తీక్, సర్పంచ్ మహ్మద్ గౌస్ పల్లి.



కటాక్ష పూర్ గ్రామ శివారులో ఉన్న స్టోన్ క్రషర్ క్వారీలో అనధికారిక బ్లాస్టింగ్ వలన గురువారం పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి, దుర్వాసన గ్రామంలో చేరి గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారింది. అనధికారిక బ్లాస్టింగ్ చేసిన క్వారీపై సంబంధిత అధికారులు దర్యాప్తు చేసి, క్వారీపై చర్యలు తీసుకోవాలి.

## వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి క్వారీ బ్లాస్టింగ్‌లపై కట్టడి విధించాలని, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామాల్లో తీవ్ర ఆరోగ్య విపత్తు నెలకొనే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## 26న జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్స్ కం టోర్నమెంట్

**జనగామ, మే 21 (ప్రభాతవార్త) :**

జనగామ జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్స్ కం టోర్నమెంట్ ఈనెల 26వ తేదీన జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీస్టేడియంలో నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపగోని సుగుణాకర్, కార్యదర్శి కైరిక హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో 19సంవత్సరాల లోపు బాలబాలికలతో పాటు స్త్రీ, పురుషుల విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 19సంవత్సరాల లోపు విభాగంలో విజేతలైన బాలబాలికలు నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జరిగే రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. అదేవిధంగా స్త్రీ, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో విజేతలైన క్రీడాకారులు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో జనగామ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు వెల్లడించారు. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9951999512 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు

## ఛలో హైదరాబాద్ మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ

**రఘునాథపల్లి, మే 21 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలకేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల ఇన్‌చార్జి ఇస్లావత్ భాస్కర్‌నాయక్ ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కొర్ర



రాజేందర్‌నాయక్ చలో హైదరాబాద్ మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్రనాయకులు బానోత్ బిక్షపతినాయక్ మాట్లాడుతూ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఈనెల 26వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌వద్ద నిర్వహించే మహాధర్నాను మండలకేంద్రం నుండి అధికసంఖ్యలో గిరిజనులు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులుపాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల సీనియర్‌నాయకులు, మహిళానాయకులు, తండానాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**తరిగొప్పుల, మే 21 (ప్రభాతవార్త) :**

తరిగొప్పుల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి,



గ్రామపార్టీ అధ్యక్షుడు పండుగ కనకయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మండల ముఖ్యనాయకులు, వార్డు మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ వర్ధంతి వేడుకలు

**రఘునాథపల్లి, మే 21 (ప్రభాతవార్త) :**

రఘునాథపల్లి మండలపార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లను,



మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమం మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఆరోగ్యకేంద్రంలో పండ్లపంపిణీ, బస్టాండ్ ఆవరణలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్రరెడ్డి, రఘునాథపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కడారిరవి, మార్కెట్ డైరెక్టర్ సిద్దేశ్, జిల్లా నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, మేకల నరేందర్, ఎండి.ఇబ్రహీం, నీలం యువరాజ్, సర్పంచులు గొంగల అబ్రహం, లోనే రవి, కడారి చిన్న నాగేష్, రంగోజు ఈశ్వరయ్య, వార్డు మెంబర్లు రాములు, యూత్ నాయకులు వడ్లకొండ శివప్రసాద్, మండల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రిడిటియేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తిచేయాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**జనగామ, మే 21 (ప్రభాతవార్త) :**

జిల్లాలో 2026-28 సంవత్సరానికి సంబంధించిన మీడియా అక్రిడిటియేషన్ కార్డుల జారీప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటియేషన్ కమిటీ ఛైర్మన్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా మీడియా అక్రిడిటియేషన్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దరఖాస్తులసంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్‌ఓని అడిగి తెలుసుకున్నారు. అక్రిడిటియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేసి, ప్రతిదశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. సమావేశంలో డీపీఆర్‌ఓ బండి పల్లవి, ఆర్‌టీసీ డీఎం స్వాతి, అక్రిడిటియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**కొడకండ్ల, మే 21 (ప్రభాతవార్త) :**

కొడకండ్ల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ సాంకేతిక రంగపురోగతికి యువతకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్‌గాంధీ చేసిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత సతీష్, పట్టణ అధ్యక్షులు, మండల ముఖ్యనాయకులు, పాలకుర్తి, మండల యువజన నాయకులు, ఏఎంసీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, డీసీసీ అధికార ప్రతినిధి, వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.






## అగ్నికి కాలికి బూడిదైన మొక్కజొన్న, వరి

**కొత్తగూడ మే 21 (ప్రభాతవార్త) :**



ఆరు కాలం కష్టపడి పండించిన పంట అగ్నికి మొక్కజొన్న, వరి కాలి బూడిదైన సంఘటన తాటివారి వేంపల్లి మెయిన్ రోడ్డుపై రైతు తాటి రుద్ర వర్మ, తాటి శృతి, ఇర్ప స్వామి, రాసాల రమ లు ఆరబోసిన వరి ధాన్యం అగ్నిప్రమాదానికి గురైంది. అడవిలో చెలరేగిన మంటలు రోడ్డుపైకి వ్యాపించడంతో జొన్న లు!!!కాలిబూడిదయ్యాయి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరుతున్నారు

## లక్ష్మిపురంలో వివాహిత మహిళ దారుణ హత్య

**దుగ్గొండి, మే 21, (ప్రభాతవార్త)**

ఓ వివాహిత మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తాళ్లపల్లి సుమలత(35) అనే మహిళా తన కుమారుడు జశ్వంత్, కుమార్తె తేజస్వినలను పోషించుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు. కాగా బుధవారం ఇంట్లో తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే కూతురుకు ఇచ్చి బయటికి వెళ్లి తిరిగి రాలేదన్నారు.

**-ఎస్సారెస్పీ కాలువ వద్ద శవమై కనిపించి....**

కాగా ఇంట్లో నుంచి వెళ్లిన మహిళ సుమలత గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ వద్ద శవమై కనిపించడం కలకలాన్ని రేపింది. ఉదయమే ఉపాధి పనులకు వెళ్లే కూలీలు చూడగా వారు గ్రామంలో తెలుపగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మహిళపై కత్తితో దారుణంగా దాడి చేసి హతమార్చి ఉంటారంటున్నారు. ఆమె మెడపై గాయాలు కనిపిస్తుండగా పలు చోట్ల శరీరం సైతం పెనుగులాటకు గురై ఉన్నట్లు తెలుస్తుందన్నారు. అంతేగాక ఆమె ఉపయోగించిన వస్తువులు పడిపోయాయన్నారు. హత్యకు ఉపయోగించిన కత్తి ఘటన స్థలం వద్ద లభించింది.

**-పోలీసులు ముమ్మర గాలింపు...**

కాగా విషయం తెలుసుకున్న పోలీసులు భారీ సంఖ్యలో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు డీజీపీ అంకిత్‌కుమార్, ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ సాయిరమణ, ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డితో పాటు సిబ్బంది ఆ పరిసర ప్రాంతాలకు ముమ్మరంగా గాలింపు చేపట్టారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే జాగిలాలు, క్లూస్ టీమ్‌తో మరోసారి ముమ్మరంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి వివరాల కోసం ఆరా తీశారు. మృతురాలి తండ్రి చిలువేరు కట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం తరలించి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

**-అనాధలైన ఇద్దరు పిల్లలు...**

కాగా గత నాలుగు సంవత్సరాల క్రితం తండ్రి మహేందర్ మృతిచెందగా నేడు తల్లి హత్యకు గురికావడంతో కుమారుడు, కూతురు అనాథలుగా మిగిలారు. తల్లి శవం వద్ద రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ ఘటన జరగడం పట్ల స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.






# కాళేశ్వరంలో ముమ్మరంగా సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లు

## పుష్కరాల వేల పుష్కలంగా కరెంటు కోతలు...!

**కాళేశ్వరంలో 15 రోజులుగా సాగుతున్న మరమ్మతులు..**

**ఉడికిపోతున్న భక్తులు.. పనిచేయని స్ప్రింక్లర్లు...!**

కాళేశ్వరం(పలిమెల), ప్రభాతవార్త

మహా పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో పుష్కరాల వేళ భక్తులకు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు భానుడి భగభగలు, మరోవైపు ముంచెత్తుతున్న కరెంటు కోతలతో పుష్కర ఘాట్లు నరకప్రాయంగా మారుతున్నాయి. క్షేత్రానికి వస్తున్న భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విద్యుత్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 15 రోజులుగా మరమ్మతులేనా..?కాళేశ్వరంలో గత 15 రోజులుగా విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపడుతూనే ఉన్నారు. పుష్కరాల వంటి కీలకమైన సమయంలో ముందే అప్రమత్తమై పనులు పూర్తి చేయాల్సింది పోయి, ఇప్పుడే మరమ్మతుల పేరుతో కాలయాపన చేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని స్థానికులు మండిపడుతున్నారు. ఎండదెబ్బకు విలవిల.. స్ప్రింక్లర్లు ఉన్నా దండగే...!కనుచూపు మేరలో ఎండ తీవ్రత విపరీతంగా ఉండటంతో, భక్తులు తట్టుకునేందుకు వీలుగా సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేకంగా స్ప్రింక్లర్లను (నీటి తుంపర్లను చిమ్మే యంత్రాలు) అధికారులు ఏర్పాటు చేశారు. అయితే, కరెంటు కోతల పుణ్యమా అని ఈ స్ప్రింక్లర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో అవి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాకుండా కేవలం షోపీస్‌లుగానే మిగిలిపోయాయి. తీవ్రమైన ఎండలో నడవలేక, కనీసం స్ప్రింక్లర్ల కిందనైనా కాసేపు ఉపశమనం పొందుదామనుకున్న అశేష భక్తజనానికి నిరాశే ఎదురవుతోంది. చిన్న పిల్లలు, వృద్ధులు కరెంటు లేక, ఎండ వేడికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## కాటారంలో భానుడి భగభగలు...

**నిప్పుల కుంపటిలా మారిన అంబేద్కర్ చౌరస్తా**

**45 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత..!**

**జనాలు లేక వెలవెలబోతున్న ప్రధాన కూడలి**

కాటారం, మే 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గురువారం కాటారం సబ్ డివిజన్ పరిధిలో రికార్డు స్థాయిలో సుమారు 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం వేళ తీవ్రమైన ఎండతో పాటు వేడి గాలులు తోడవడంతో జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ చౌరస్తా ఎండ తీవ్రత కారణంగా పూర్తిగా వెలవెలబోయింది. సాధారణంగా నిత్యం ప్రయాణికులు, వాహనదారులతో కిటకిటలాడే ఈ జంక్షన్ గురువారం జనసంచారం లేక నిర్మానుష్యంగా మారింది. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు లేకపోవడంతో ప్రధాన కూడలి, వాహన నిలుపుదల ప్రాంతాలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఎండ దెబ్బకు వ్యాపార సంస్థలు సైతం మధ్యాహ్నం వేళల్లో మూతపడటంతో కర్ఫ్యూ వాతావరణం తలపించింది. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉండటంతో, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక అధికారులు సూచిస్తున్నారు.



**భక్తుల కోసం ప్రత్యేక మిస్సింగ్ పర్సన్స్ క్యాంప్, తల్లిపాల కేంద్రాల ఏర్పాటు**

మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంముక్తీశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రతిష్టాత్మకంగా జరగనున్న సరస్వతి నది అంత్య పుష్కరాలకు అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతి నదుల త్రివేణి సంగమ తీరానికి దేశం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల వద్ద అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నారు. పుష్కరాల సమయంలో విపరీతమైన భక్తజన సందోహం కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు తమ కుటుంబ సభ్యుల నుండి వేరుపడే ప్రమాదం ఉంది. దీనిని నివారించడానికి పోలీస్ శాఖ మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఘాట్ల పరిసరాల్లో ప్రత్యేకంగా మిస్సింగ్ పర్సన్స్ క్యాంప్




(తప్పిపోయిన వ్యక్తుల సహాయ కేంద్రం) ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో నిరంతరం పనిచేసే పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ (మైక్ అనౌన్స్‌మెంట్లు) ఉంటుంది. తప్పిపోయిన వారిని గుర్తించడానికి వీలుగా ప్రత్యేక హెల్ప్‌డెస్క్ నంబర్లను అందుబాటులో ఉంచుతారు. డిజిటల్ స్క్రీన్ల ద్వారా తప్పిపోయిన వారి వివరాలను, ఫోటోలను ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళల కోసం ప్రత్యేక తల్లిపాల కేంద్రాలుపుష్కర స్నానాలకు వచ్చే మహిళా భక్తులు, ముఖ్యంగా పసిబిడ్డలతో వచ్చే తల్లుల సౌకర్యార్థం ఘాట్ల వద్ద ప్రత్యేకంగా మల్లిపాల కేంద్రాలను ఏర్పాటు చేశారు. పవిత్ర స్నానాల అనంతరం తల్లులు తమ బిడ్డలకు ప్రశాంతంగా, సురక్షి తమైన వాతావరణంలో పాలు పట్టడానికి ఈ క్యాబిన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. మహిళల వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా ఈ తాత్కాలిక గదులను నిర్మించారు. ఈ కేంద్రాల వద్ద మహిళా వాలంటీర్లు అందుబాటులో ఉండి సహాయం అందిస్తారు. నదిలో ప్రమాదాలు జరగకుండా స్నానఘాట్ల వెంబడి బారికేడ్లు, రక్షణ జాలీలు, నిరంతరం పహారా కాసేందుకు లైఫ్ జాకెట్లతో కూడిన ఈతగాళ్లను (లాంచీలను) సిద్ధం చేశారు. భక్తుల కోసం నిరంతర తాగునీటి సరఫరా, ఓఆర్ఎస్ కేంద్రాలు, తాత్కాలిక శౌచాలయాలు, దుస్తులు మార్చుకునే గదులను ఏర్పాటు చేశారు. ఘాట్ల వద్ద 24 గంటల పాటు వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో కూడిన ఉచిత వైద్య శిబిరాలు, అత్యవసర సేవల కోసం అంబులెన్స్ సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారు. సరస్వతి అంత్య పుష్కరాలను అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించేందుకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు.

## కాళేశ్వరంలో గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ

మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లకి కాళేశ్వరంలో ఘన స్వాగతం లభించింది. పర్యటనలో భాగంగా క్షేత్రానికి చేరుకున్న గవర్నర్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ సరస్వతి నది తీరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పుష్కర స్నానం ఆచరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. గవర్నర్ వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

కాటారం, మే 21, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం ధాన్యం కొనుగోలు పై మంత్రి ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి ప్రతి గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి అపోహలు, ఆందోళనలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారి పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సకాలంలో జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తున్నదని ఆయన వివరించారు. రైతుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టంచేశారు.

## నూతన శిలా సంపద మ్యూజియంను ప్రారంభించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్మాణం**

**యువత, విద్యార్థులు సందర్శించాలని పిలుపు**

మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో సాంస్కృతిక వైభవాన్ని, పురాతన చరిత్రను చాటిచెప్పేలా నూతనంగా ఏర్పాటు చేసిన శిలా సంపద మ్యూజియం గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన దంపతులతో కలిసి ఈ నూతన మ్యూజియంను ఘనంగా ప్రారంభించారు. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ ఈ కార్యక్రమంలో పాల్గొని మ్యూజియంను ఆవిష్కరించారు. సుమారు రూ.1.20 కోట్ల భారీ వ్యయంతో ఈ ఆధునిక మ్యూజియంను నిర్మించారు. ప్రారంభోత్సవం అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు మ్యూజియం మొత్తాన్ని కలియ తిరిగారు. అక్కడ ప్రదర్శనకు ఉంచిన విభిన్న రకాల అరుదైన శిలా సంపదను, పురాతన శిల్పాలను వారు ఎంతో ఆసక్తిగా వీక్షి ంచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ఈ మ్యూజియం మన పూర్వీకుల చరిత్ర, సంస్కృతి, మరియు సంప్రదాయాలను అద్దం పట్టేలా రూపుదిద్దుకుందని ప్రశంసించారు. మన ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా నేటి యువత, విద్యార్థులు ఈ మ్యూజియంను తప్పక సందర్శించాలని ఆయన సూచించారు. ఇక్కడి శిలా సంపదను పరిశీలించడం ద్వారా మన సంస్కృతిపై అవగాహన మరియు గౌరవం పెరుగుతాయని గవర్నర్ పేర్కొన్నారు. ఇంతటి అద్భుతమైన మ్యూజియంను ఏర్పాటు చేసిన అధికారులను, నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడారు. సాంస్కృతిక కట్టడాల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వీరితో పాటు దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం జిల్లా యంత్రాంగం గవర్నర్ దంపతులకు, పీఠాధిపతులకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేసింది.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత సమాచార విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసి, యువతకు నూతన అవకాశాల దారులు తెరిచిన మహానేత రాజీవ్ గాంధీ అన్నారు. కంప్యూటర్ విప్లవం, టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి కీలక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం



నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు నర్సంపేట పట్టణ అధ్యక్షులు పంబి వంశీ, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు ధోని కీర్తన, జిల్లా నాయకులు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నర్సంపేట పట్టణ నాయకులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల్ ఆధ్వర్యంలో దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తూ విద్యా రంగానికి పెద్దపీట వేసి ఐటీ పితామహుడు అని కొనియాడారు. అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రి అయిన గొప్ప రాజకీయ నాయకుడు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ చల్ల శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, పాక్స్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టరులు రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్ కుమార్, బొమ్మెరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త



డిజిటల్ పద్ధతిలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటణలో తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వం నమోదు కార్యక్రమం పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్యే ముతిరెడ్డి యాదగిరి రెడ్డి నియామకమైనట్లు, త్వరలో ప్రతి బూత్ కు ఇద్దరి చొప్పున 283 బూత్‌లకు ఇన్చార్జిల నియామకం చేయడం జరుగుతుందనినియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో కోఆర్డినేషన్ కమిటీల ఏర్పాటు, డిజిటల్ సభ్యత్వం పై బూత్ ఇన్చార్జి లకు త్వరలో శిక్షణ తరగతులు, సభ్యత్వ నమోదులో ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అనంతరం అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను, మండల కమిటీలను, జిల్లా కమిటీలను కూడా రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేయబోతున్నదని, నూతనంగా ఏర్పాటు చేయబోయే కమిటీలలో క్రియాశీలంకంగా పనిచేసే కార్యకర్తలకు, యువతకు పెద్దపీట వేయనున్నట్లు తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తప్పవని నర్సంపేట ఎస్ఐ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల మద్యం తాగిన వాహనాలు నడిపిన ఆరుగురు వ్యక్తులైన పోతరాజు వెంకటయ్య, తప్పట్ల రాజు, వేముల సురేష్, గోక శ్రీనివాస్, నల్ల రజినీకాంత్, అంజనపల్లి వీరస్వామిలను గురువారం నర్సంపేట కోర్టులో హాజరు పరచగా వారికి సాదారణ జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమాన విధించినట్లు పేర్కొన్నారు.

## యాగశాల నిర్మాణానికి విశ్రాంత వైద్యాధికారి ఆర్థిక సహాయం

నల్లబెల్లి, మే 21, ప్రభాతవార్త



నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఇటీవల నిర్మించిన యాగశాలకు నర్సంపేట ప్రభుత్వ విశ్రాంత వైద్యాధికారి జాటోత్ ఉదయ్ సింగ్ ఉషా దేవి దంపతులు పూర్తి ఆర్థిక సహాయాన్ని అందించి గురువారం ప్రారంభించారు. ముందుగా దేవాలయంలోని శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దేవతామూర్తులకు పూజలు నిర్వహించారు. యాగశాలకు ఆర్థిక సహాయాన్ని అందించడంతో ఆ దంపతులను దేవాలయ పూజారి పెండోట మురళీమోహనాచార్యులు, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు పురాం బద్రీనాథ్ కోశాధికారి మార్త మార్కండేయ కార్యదర్శి మురికి మనోహర్ రావు లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించిన దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లాలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోళ్లు

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో గత వారం రోజుల నుండి రికార్డుస్థాయిలో మొక్కజొన్న కోనుగోళ్లు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. గురువారం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లక్ష్యం 1,37,910 మెట్రిక్ టన్నులు కాగా నేటి వరకు 90,220.45మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరణ జరిగిందని అందులో 84,379.25 మెట్రిక్ టన్నులు గోదాములకు తరలించగా ఇంకా 5,841.20మెట్రిక్ టన్నులు గోదాంలకు తరలించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రతి రోజు 25కేంద్రాల నుండి 300నుండి 450ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని తరలించడం కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఇబ్బందుల్లేకుండా కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని తద్వారా మార్క్‌ఫెడ్ రెవెన్యూ సహకార వ్యవసాయ అన్ని విభాగాల సమన్వయంతో జిల్లా లక్ష్యాన్ని అతి త్వరలోనే పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.

## గ్రామాభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

మరిపెడ, మే21, ప్రభాతవార్త:



గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు అందేలా అధికారులు, సర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్యం పనులు నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఆదేశించారు. ఈజిఎస్ నిధులతో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను జూన్ 2లోపు పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరై నిర్మించుకోలేని లబ్ధిదారుల నుండి వ్రాతపూర్వకంగా అంగీకార పత్రాలు తీసుకొని వారి స్థానంలో నిజమైన అర్హులను కమిటీ ద్వారా గుర్తించి జాబితా సమర్పించాలన్నారు. ఎంపీవో సొంలాల్, పీఆర్ ఏఈ అజయ్, హతిరాం, ఉషా, కీర్తి, గోపి, అలివేలు మంగా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం

మరిపెడ, మే21, ప్రభాతవార్త:



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మరిపెడ పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశంలో సాంకేతిక విప్లవానికి, యువత అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మహ్మద్ అప్సర్, రాంలాల్, వెంకన్న, అఫ్జల్, విజయ్‌నాయక్, కౌన్సిలర్లు రమేష్‌నాయక్, తిరుపతినాయక్, సురేష్‌నాయక్, నీలా లచ్చిరాం, రాములు, కాంతమ్మ, కరణ్‌సింగ్, రవి, చిన్న, రాములు, రాము, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికాంత్, ప్రమోద్, వెంకట్‌సాయి, పాషా, సాజిద్, రమేష్, శ్రీను, లక్ష్మిణ్, పరుశురాములు తదితరులు పాల్గొని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో 350 బస్తాల మక్కలు దగ్ధం

**-ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకోలు**

దుగ్గొండి, మే 21, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలో అమ్మకానికి సిద్ధంగా పెట్టుకున్న 350 బస్తాల మొక్కజొన్నలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన సంఘటన గురువారం మధ్యాహ్నాం చోటుచేసుకుంది. వెంకటాపురం శివారు బీసీ కాలనీకి చెందిన పొగాకు శ్రీనివాస్ అనే రైతు ప్రభుత్వ గిడ్డింగుల గోదాము సమీపంలో గల తన రెండు ఎకరాల మీద మొక్కజొన్న పంటను కోసి జొన్నలను కుప్పలుగా పేర్చి ఉంచారు. గురువారం ఉదయం ఇచ్చిన గాలికి సమీపంలో ఉన్న కరెంటు తీగలు ఒకదానికి ఒకటి తగిలి షార్ట్ సర్క్యూట్‌తో నిప్పులు చిలరేగి మొక్కజొన్నలు పూర్తిగా దగ్ధమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మకానికి సిద్ధంగా ఉన్న మక్కల విలువ సుమారు మూడు లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నష్టపోయిన తన కుటుంబాన్ని ప్రభుత్వం నష్టపరహారంగా ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నారు.

**-పరామర్శించిన స్థానిక సర్పంచ్...**

విద్యుత్ ఘాతంతో చేతికొచ్చిన పంట బూడిదైన నేపథ్యంలో బాధిత రైతు పొగాకు శ్రీనివాస్‌ను వెంకటాపురం సర్పంచ్ పొగాకు శోభారాణి వెంకటేశ్వర్లు గౌడ్ పరామర్శించారు. కాలిపోయిన మొక్కజొన్న రాశులను పరిశీలించారు. విద్యుత్ అధికారులతో పాటు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఫిర్యాదు చేసి బాధితున్ని ఆదుకునేందుకు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.



# ఎంజేపీ గురుకులాలకు బ్రాండ్ ఇమేజ్ లక్ష్యం

**.8వ తరగతి నుంచే నీట్, ఎంసెట్ శిక్షణ.**
**మంత్రి పొన్నం ప్రభాకర్.**
**100 ఫలితాలు సాధించిన పాఠశాలలకు అభినందనలు.**
**తక్కువ ఫలితాలపై హెచ్చరిక.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 21:** మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాసంస్థలను రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. 8వ తరగతి నుంచే విద్యార్థులకు నీట్, ఎంసెట్ తదితర కాంపిటీటివ్ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.గురువారం నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాళ్లను అభినందిస్తూ, తక్కువ ఫలితాలు సాధించిన విద్యాసంస్థలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హెచ్చరించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ వంటి అంశాల్లోనూ ప్రోత్సాహం ఇవ్వాలని తెలిపారు. గురుకులాల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తున్నా మని, నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని, వారిని సొంత పిల్లల్లా చూసుకోవాలని సూచించారు.చిన్న కారణాలతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనల నేపథ్యంలో, వారిలో మనోధైర్యం



పెంపొందించేలా మోటివేషన్ కల్పించాలని ఆదేశించారు. ప్రతి గురుకులంలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంజేపీ గురుకులాల పదో తరగతి ఫలితాలు 98.45 శాతం నమోద య్యాయని, 204 పాఠశాలలు 100 ఉత్తీర్ణత సాధించాయని మంత్రి వెల్ల డించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం, ఒకేషనల్‌లో 97.72 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు.ప్రతి పాఠ శాలలో టాపర్ల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఫలితాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించి“ఎంజేపీ బ్రాండ్ ఇమేజ్”ను మరింత బలోపేతం చేయాలని మంత్రి పేర్కొన్నారు.సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, ఆర్సీవోలు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి సభ ఏర్పాట్లు పరిశీలన

**అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలనీ**
**ఆదేశించిన కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 21:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావేశ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం పరిశీలించారు. ములుగు లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరగనున్న సమావేశానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభం నుంచి జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలను డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించాలని సూచించారు. ప్రతి శాఖ తమ ప్రగతిపై పది నిమిషాల ప్రదర్శన సిద్ధం చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్నరకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల అమలు వివరాలను సభలో వివరించాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల వల్ల లబ్ధి పొందిన వారి అనుభవాలను సభలో పంచుకునేలా చూడాలని, ఇప్పటివరకు సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర చర్చ జరగాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీఓ రహీం తదితర అధికారులు పాల్గొన్నారు.

# గ్లోబల్ బ్రాండింగ్ గా జిల్లా టూరిజం

**ఇన్ఫ్లుయెన్సర్లు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపు.**
**ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ సమావేశానికి టూరిజం అధికారులు గైర్హాజరు.**
**పర్యాటక ప్రాంతాలు ఉన్నా.మెరుగైన వసతులు సున్నా.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత, మే 21:** రీల్స్ ద్వారా ములుగు జిల్లా పర్యాటక అందాలను ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. లోకల్ టు గ్లోబల్‌గా ములుగు ఘనతను చాటేలా ఇన్ఫ్లుయెన్సర్లు పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన “ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్” సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించి పోటీ విధివిధానాలు, రిజిస్ట్రేషన్, బహుమతుల వివరాలను వెల్లడించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాల్లో భాగంగా తొలిసారిగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ములుగు పర్యాటక ప్రాంతాలపై 4కే వీడియో క్వాలిటీతో రీల్స్ రూపొందించి మే 30 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని సూచించారు.విజేతలకు జూన్ 2న ప్రథమ బహుమతి రూ.21 వేల, ద్వితీయ బహుమతి రూ.15 వేల, తృతీయ బహుమతి రూ.10 వేల అందజేయనున్నట్లు తెలిపారు.ములుగు జిల్లాలోని దేవాలయాలు, జలపాతాలు, అభయారణ్యాలు, గిరిజన సంస్కృతి, ప్రకృతి అందాలను ఆకర్షణీయంగా చూపిస్తూ పర్యాటకులను ఆకట్టుకునేలా రీల్స్ రూపొందించాలని కలెక్టర్ సూచించారు.ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ సమావేశానికి టూరిజం అధికారులు డుమ్మా.ఇంతటి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అత్యంత శ్రద్ధతో నిర్వహిస్తే సంబంధిత టూరిజం శాఖ జిల్లా అధికార యంత్రాంగం ఈ సమావేశానికి అందుబాటులో లేకపోవడం ఏంటని పెద్ద చర్చకి తెరలేపింది. పర్యాటకాల ఖిల్లాగా ములుగు జిల్లా ఎంతో ప్రసిద్ధిగాంచింది. రామప్ప దేవాలయం, రామప్ప సరస్సు, లక్నవరం లేక్, తాడువాయి జంగల్ సఫారీ, మేడారం వనదేవతలు, బొగత వాటర్ ఫాల్స్, మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి ఇలా జిల్లాలో ప్రతి ఒక్క మండలానికి ఒక విశిష్టత ఉంది. కానీ సంబంధిత పర్యాటకశాఖ అధికారులు పర్యాటకులకు అందుబాటులో ఉండడం లేదన్న వాదన పర్యాటకులలో ఉన్నది. ఈ విషయంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి పెడితే ములుగు జిల్లాలో పర్యటకానికి కొదవలేదన్నది వాస్తవం. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో ఎం.డి. రఫీక్, ఈడీఎం దేవేందర్, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లు, ఇన్ఫ్లుయెన్సర్లు పాల్గొన్నారు.

### బొట్ల అక్షయకు మాస్టర్స్ డిగ్రీ పట్టా ప్రదానం

**ఆలేరు మే 21 ప్రభాతవార్త :** ఆలేరు పట్టణానికి చెందిన ఆలేరు మాజీ జెడ్పిటిసి బొట్ల పరమేశ్వర్ బొట్ల పద్మజ కూతురు బొట్ల అక్షయ మాస్టర్స్ డిగ్రీ పట్టా అందుకున్నారు. అమెరికా న్యూ జెర్సీ సిటీలో ఉన్న స్టీవెన్సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీలో నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ సెర్మనీలో బిజినెస్ మేనేజ్మెంట్ మాస్టర్స్ డిగ్రీ పట్టానున్యూ జెర్సీ సిటీలో ఉన్న స్టీవెన్సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీలో నిర్వహించినటువంట మాస్టర్స్ డిగ్రీ పట్టా సాధించడంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కూతురు అక్షయకు శుభాకాంక్షలు తెలిపారు.

# ములుగు వార్త

## బాల ప్రతిభకు ప్రధాని పురస్కార్ అవకాశం

**జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**: జిల్లా సంక్షేమాధికారి ప్రేమలత.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 21:** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2026 కోసం ప్రతిభావంతులైన 5 నుంచి 18 సంవత్సరాల లోపు బాలబాలికల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత తెలిపారు. ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు సంస్కృతి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పిల్లలు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను పిల్లలు స్వయంగా లేదా తల్లిదండ్రులు, సంబంధీకులు, స్వచ్ఛంద సంస్థలు సమర్పించవచ్చని తెలిపారు. అర్హులైన వారు జులై 31లోగా https://awards.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకు బాల రక్ష భవన్ (బీఆర్‌బీ), ములుగును సంప్రదించవచ్చని, 8639601782, 9440615158 నంబర్లలో సమాచారం పొందవచ్చని తెలిపారు.

## సెన్సస్-2027 పనులు వేగవంతం

**జనగణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి**

**: భారతి హోలికేరి**






**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 21:** సెన్సస్-2027 ఫేజ్-1 కార్యక్రమాలను సమర్థవంతంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని తెలంగాణ జనగణన కార్యకలాపాల సంచాలకులు భారతి హోలికేరి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సెన్సస్-2027 ఫేజ్-1 పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ములుగు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫీల్డ్ స్థాయిలో చేపడుతున్న చర్యలు, అమలు విధానం, ప్రగతిపై సమీక్షించిన భారతి హోలికేరి, జనగణన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో సీపీఓ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ సంపత్, జనాభా లెక్కల సూపరింటెండెంట్ మంజుల, ఎస్వో లాల్, ఎమ్మార్వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## గుమ్మడి సోమయ్య.



**మంగపేట మే21, ప్రభాతవార్త.** భారతరత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి. రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు గురువారం మంగపేట మండలం లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా అయన చిత్ర పఠనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడుకుల అశోకన్న సూచనల మేరకు, మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రత్న మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం ను మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ ఈ భారత దేశానికి గాంధీ కుటుంబం చేసిన సేవ, త్యాగం వెలకట్ట లేనిది రాజీవ్ గాంధీ 1944 ఆగస్టు 20న ముంబాయ్ లో జన్మించారు వారు 1981 లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు తల్లి ఇందిరా గాంధీ 1984 లో హత్య కు గురి కాగా అనంతరం వచ్చిన ఎన్నికల్లో రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో భారీ విజయం సాధించి అత్యంత పిన్న వయసులో భారత దేశ ప్రధాన మంత్రి అయ్యి చరిత్ర రాశారు అదేవిధంగా అయన పరిపాలన లో ఎన్ని చారిత్రాత్మక మైన నిర్ణయాలు తీసుకొని అయన పాలనలో ట్రెండ్ సృటించారు, యువత ఓటింగ్ వయోపరిమితి 21 సంవత్స్నర నుండి 18 సంవత్సరకు తగ్గించి లక్షలాది యువత కు ఓటు హక్కును కల్పించారు, నవోదయ జవహర్ విశ్వ విద్యాలయాలు స్థాపించారు, గ్రామ స్థాయి నుండీ పంచాయతీరాజ్ వ్యవస్థ ను బలోపేతానికి కృషి చేసిన ఘనత రాజీవ్ గాంధీది, రాష్ట్రల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్రలను సంబందాలకు సిపర్సు చేశారు, ఐటీ రంగానికి పునాది వేసి టెలీ కమ్యూనికేషన్, రైల్వే రిజర్వేషన్ కంప్యూటరికరణ చేసిన నాయకులు రాజీవ్ గాంధీ, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు దురదృష్టకరంగా 1991 మే 21 వ తారీకు నాడు శ్రీ పెరంబుదూర్ లో ఎన్నికల ప్రచారం లో ఎల్ టీ టీ ఈ మహిళా ఆత్మహుతి దాడికి గురై 46 వయసు లో మరణించారు అయన మరణంతరం భారత దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న ఇచ్చారు, అయన రాజకీయ వారసత్వం గా రెండు సార్లు అయన తెలంగాణ తల్లి సోనియామ్మ కు ప్రధాన మంత్రి గా అవకాశం లభించిన తృణ ప్రాయం గా వదిలేసారు అదేవిధంగా వారికీ కుమారుడు జననేత లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, కుమార్తె వయోనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ కలిసి అధికారం లో వున్నా బీజేపీ ని ఎప్పటికి అప్పుడు వారి తప్పులను చూపిస్తూ ఒంటెద్దు పోకడలను అడ్డుకట్ట వేస్తూ ప్రజా పక్షనా పోరాటం చేస్తున్నారు అని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆశయాల సాధనే లక్ష్యం

## : గోవిందరావుపేటలో 35వ వర్ధంతి వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట, గల ఇందిరాగాంధీ విగ్రహానికి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ, దేశంలో కంప్యూటర్ విప్లవానికి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి, 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి రాజీవ్ గాంధీ ఆధునిక భారతానికి బాటలు వేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, రాజీవ్ గాంధీ కలలుగన్న దేశ నిర్మాణమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షుకు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, గోవిందరావుపేట సర్పంచ్ భూక్య జోగా నాయక్, రాఘవపట్నం సర్పంచ్ కొరం రామ్మోహన్రావు, పసర ఉప సర్పంచ్ సప్పిడి సంజన, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, చింత క్రాంతి, గొంది కిరణ్, సైదిరెడ్డి, సతీష్ రెడ్డి, దీపాక కృష్ణ, కోటిరెడ్డి సమిరెడ్డి, గణపాక సుధాకర్, జంపాల చంద్రశేఖర్, కడబోయిన రవి, బుర్ర నరేందర్ గౌడ్, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెద్దులగూడెంలో దాహార్తి

### : రెండు నెలలుగా ట్యాంక్‌కు నీరందని వైనం

### 12 ఏళ్లుగా మూలనపడ్డ బోరు

### పగిలిన పైపుతో ట్యాంక్ వెలవె

### 60 కుటుంబాలు నీటి కోసం అల్లాడుతున్నా పట్టించుకోని పసర పాలకవర్గం



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామపంచాయతీ పరిధిలోని మెద్దుల గూడెం గ్రామం గత రెండు నెలలుగా తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటోంది. గ్రామంలోని సుమారు 60 కుటుంబాలు గుక్కెడు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నాయి.

### పైప్ లీకేజీతో ట్యాంక్‌కు సరఫరా బంద్:

గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న బోరు మోటర్ నుండి ఓవర్ హెడ్ ట్యాంకుకు నీటిని తరలించే ప్రధాన పీవీసీ పైప్ లైన్ రెండు నెలల క్రితం పగిలిపోయింది. దీంతో ట్యాంకుకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. మోటర్ వేసినా పగిలిన పి వి సి పైపు నుండి నీరంతా వృథాగా బయటకు పోతోంది. మిషన్ భగీరథ తాగునీరు ట్యాంకు సగమే వస్తుంది. ఆ నీరు రోజుకి 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే ఇంటింటికి చేరుతున్నాయని గ్రామస్తులు అన్నారు. అలాగే 60,000 లీటర్ల సామర్థం గల మిషన్ భగీరథ ట్యాంక్ వెలవెలబోతోంది.

### 12 ఏళ్లుగా నిరాదరణకు గురైన బోరు:

అదే గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో ఉన్న బోరింగ్ పరిస్థితి మరీ దయనీయం. ఈ బోరుకు గత 12 సంవత్సరాలుగా ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. బోరింగ్ చెడిపోయి, పైపులు తుప్పుపట్టి పూర్తిగా నిరుపయోగంగా మారిందని స్థానికులు తెలిపారు.

### "కూలి మానుకుని నీటి వేట"

### : గ్రామస్తుల ఆవేదన

'రోజూ కూలి పనులు మానుకుని కిలోమీటరు దూరంలోని బావుల వద్దకు వెళ్తున్నాం. రెండు నెలల నుండి పసర నూతన పాలకవర్గం, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు" అని గ్రామానికి చెందిన మడికొండ రమేష్ఆవేదన వ్యక్తం చేశారు. "ట్యాంక్‌కు నీరు రాక రెండు నెలలైంది. కుళాయిలు మూగబోయాయి" అని ఆంజనేయులు వాపోయారు. "అంబేద్కర్ కాలనీ బోరు 12 ఏళ్ల నుండి అలాగే పడి ఉంది. మా కాలనీని ఎవరూ పట్టించుకోవడం లేదు" అని బొమ్మకంటి సమ్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా

ఈ విషయమై పసర గ్రామపంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా, "మెద్దులగూడెంలో పైప్ లైన్ దెబ్బతిన్న విషయం, అంబేద్కర్ కాలనీ బోరు సమస్య మా దృష్టికి వచ్చింది. పగిలిన పీవీసీ పైప్ లైన్ మార్పిడికి, అంబేద్కర్ కాలనీ బోరు మరమ్మతులకు ఇప్పటికే ఎస్టిమేట్స్ తయారు చేసి పైఅధికారులకు పంపించాం. అనుమతులు రాగానే యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతాం. ప్రస్తుతం ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

## ఏటూర్‌నాగారం వార్త

# ప్రజాపాలన ప్రగతి సభకు ఘన ఏర్పాట్లు

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని

### జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు అదేశాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 21:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ములుగు లీలా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి కార్య క్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# పుష్కరాల భక్తులకు ఉచిత మంచినిటి సదుపాయం

### స్వామి వారి అలంకరణ కోసం గజమాల సమర్పిస్తున్న భక్తులు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని పాలంపేట గ్రామంలో యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయంలో సరస్వతి పుష్కర భక్తుల సౌకర్యార్థం ఉచిత మంచీనీటి సౌకర్యాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్, గంగిశెట్టి శ్రీనివాస్ లు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెల్తున్న భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తుంటారు. మండుటెండలలో దర్శనానికి వస్తున్న భక్తుల ఇబ్బందులను గ్రహించి వారి సౌకర్యార్థం పుష్కరాల పన్నెండు రోజుల పాటు భక్తుల దాహాన్ని తీర్చడం కోసం ములుగు పట్టణానికి చెందిన చెందిన గంగిశెట్టి ఐరన్ హర్డ్ వేర్ యజమాని గంగిశెట్టి శ్రీనివాస్ గారి తల్లి గంగిశెట్టి సరస్వతి జ్ఞాపకార్థం ఉచిత చల్లని మంచినిటిని పంపిణి చేయడం అబినందనీయమని అన్నారు. అలాగే సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారి అలంకరణ కోసం 12 రోజులపాటు గజమాలలు సమర్పిస్తున్న రామానుజాపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి తన అత్యంత భక్తి భావంతో పాటు దైవ సేవ నిరతిని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, టూరిస్ట్ గైడ్స్, టూరిస్ట్ పోలీసులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

### కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### ధాన్యం కొనుగోలు సెంటర్లో మోలిక వసతులు కల్పించాలి

### రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎస్పీ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 21:** మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు సెంటర్లను ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సెంటర్లో రైతులకు మోలిక వసతులు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం తూకంలో తరు గు పేరిట ఏ లాంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని సూచించారు. రవాణా ఏర్పాట్లు లారీల లభ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు నష్టపోకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మన్నన్ బట్, ములుగు డిఎస్పి రవీందర్, ఎస్పి ఇన్స్పెక్టర్ శంకర్, సీఐ శ్రీ నువాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ఐ హాస్పిటల్ నేతృత్వంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

మే 21, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్

:గురువారం హనుమకొండలోని కాకతీయ ఐ హాస్పిటల్ నేతృత్వంలో సాయిబాబా టెంపుల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు సాయిబాబా దేవాలయం ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ తెలియజేశారు. 76 మంది భక్తులకు కాకతీయ ఐ హాస్పిటల్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు స్థానిక ప్రభాతవార్తకి తెలియజేశారు. దైవభక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద ప్రజలకు, భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించడం తమ మందిర ధర్మకర్తల పూర్వజన్మ సుకృతమని సాయిబాబా మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం హనుమకొండ కాకతీయ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మందిర చైర్మన్ మతుకు మల్లి హరగోపాల్ సూచనల మేరకు, సెక్రటరీ వెయ్యిగండ్ల రమేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల ఆరోగ్య పరిరక్షణ కూడా సేవలో భాగమేనని తెలిపారు. శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది



ఆశ, అనిల్‌లు ఆధునిక పరికరాలతో కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు, సలహాలు అందించారు. సుమారు 76 మంది భక్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో మందిర సిబ్బంది సాయి, కృష్ణరాజు తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు. ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు

## కమలాపూర్‌లో కొనుగోళ్ల జాప్యంపై బీజేపీ ఆగ్రహం

.కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర జాప్యం నెలకొందని, ఖితాలుఖి, ఖితరుగుఖి, ఖిబిరేటగిరిఖి పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ఆరోపించింది. "ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక అన్నదాత కన్నీరు పెడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదా?" అంటూ బీజేపీ నేతలు ప్రశ్నించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కొనుగోళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం మండలంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం, మొక్కజొన్న తీసుకువచ్చిన రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నారు.ప్రస్తుతం ఏ కొనుగోలు కేంద్రంలోనూ సరిపడా టార్పాలిన్లు లేవని, వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడిసి రంగు మారితే ఆ నష్టానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. రైతులకు తక్షణమే టార్పాలిన్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు అదనపు లారీలను ఏర్పాటు చేసి, రాబోయే రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. రైతు కన్నీరు దేశానికి మంచిది



కాదని, రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి అన్నదాతకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఇట్టి విషయంపై మంగళవారం బీజేపీ నాయకులు మండల తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు.లేనిచో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచుతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లు తూర్పటి భాస్కర్ శెట్టి సారంగపాణి. సర్పంచ్ లు నాయకులు పబ్బు సతీష్ బండి కళాధర్ మేకల రవి, కొత్తపల్లి రాజు, బుర్ర కరుణాకర్, కట్కూరి అశోక్ రెడ్డి, తుమ్మ శోభన్ బాబు,పెండ్యాల తిరుపతి రెడ్డి, మేడిపల్లి రాజు, చిట్టి సుందరయ్య, ఓసుకుల కీర్తన, ఇజ్జిగిరి సంపత్, పుస్కూరి రాంబాబు, రజనీ కాంత్, బుర్ర కుమారస్వామి, మేర ప్రసాద్, బోయిని సుభాష్,చందర్ సింగ్, మార్క అశోక్, తదితరులు పాల్గొన్నారు

## కూలీలకు రోజుకు 800 కూలీ వేతనాన్ని చెల్లించాలి

హసన్ పర్తి, మే 21, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో కొత్త గ్రామీణ ఉపాధి హామీ ప్రత్యేక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి, కూలీలకు రోజుకు 800 రూపాయల కూలీ వేతనాన్ని చెల్లించాలని,ఆర్థిక సంవత్సరంలో కనీసం 200 రోజుల పనిదినాలను కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గురువారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో చెరువు పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలను పనివద్ద కలిసి సమస్యలపై చర్చించాడు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలను హక్కుగా కల్పించాలని డిమాండ్ చేశాడు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కూలీల హక్కులను హరిస్తూ కొత్తగా తీసుకోవచ్చి న వి బీ గ్రామ్ జీ చట్టాన్ని జూలై



1 నుండి అమలు చేయబోతున్నందున రాష్ట్ర ప్రభుత్వం విబి గ్రాంజీ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీ వ్యతిరేకించినందున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేక గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలన్నాడు. నరేగాలో కూలీలకు కల్పించిన హక్కులను కాల రాయకుండ కేంద్రం చూడాలన్నాడు .కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పై చవతి తల్లి ప్రేమను విడనాడి కూలీల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశాడు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు వడదెబ్బ నుండి రక్షించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్,మజ్జిగ ప్యాకెట్ లను అందించాలని కోరాడు

## యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ

మే 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :.

.యువతకు రాజకీయాల్లో ప్రధానమంత్రి కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య అన్నారు. గురువారం భారతరత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డి సి సి ) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంజీఎం సర్కిల్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సమాచార సాంకేతిక రంగం, టెలికాం విప్లవానికి ఆయన బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడిగా రాజీవ్ గాంధీ చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, మహిళా



సాధికారత కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని తెలిపారు. దేశ ఐక్యత, లౌకికవాద పరిరక్షణ కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకుడని అన్నారు. దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ ఆశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన దేశ ప్రధాని కావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బాల బదిలీ బాలాకు ఆత్మీయ వీడుకోలు పలికిన సెర్ప్ ఉద్యోగులు

ఐనవోలు,ప్రభాతవార్త



మండలంలోని పంతిని గ్రామంలో గల ఇండియన్ బ్యాంక్ లో మేనేజర్ గా వి ధులు నిర్వర్తిస్తున్న బాలాకు కృష్ణా జిల్లాలోని బందర్ స మీపంలోని కోనూరు బ్రాంచ్ కి బదిలీ చేస్తూ హైదరాబాద్ (ఆంధ్ర తెలంగాణ) ఫీల్డ్ జ నరల్ మేనేజర్ కార్యాలయం నుండి గురువారం ఉత్తర్వులు అందినట్లు మేనేజర్ బాల తె లిపారు.మేనేజర్ బాల శుక్ర వారం విధుల నుండి రిలీవ్ అవుతున్నట్లు సమాచారం అందుకున్న వరంగల్ జిల్లా లోని పర్వతగిరి,వర్ధన్నపేట, హన్మకొండ జిల్లాలోని ఐనవో లు మండలాల సెర్ప్ ఉద్యో గులు,గ్రామైక్య సంఘాల ప్ర తినిధులు, వివోఏలు పంతిని గ్రామానికి చేరుకొని మేనేజర్ బాలాకు ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా పూలబోకెనందించి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిసి గోలి కొమురయ్య మాట్లాడుతూ బాల మేనేజర్ గా 3 సంవత్సరా లలో కాలంలో బ్యాంకు ఖాతా దారులకు స్వయం సహాయక బృందాలకు సభ్యులతో మమే కమై ఎనలేని సేవలు అందించారని ఆయన చేసిన సేవల ను కొనియాడారు. మేనేజర్ బాల చేసిన సేవలకు పంతిని బ్రాంచ్ కి 202425 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర స్థాయి లో ఉత్తమ పురస్కారం లభిం చిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఏపీఎం సురేష్, సీసీ ధనుంజయ, వివో లీడర్లు మదూరు జ్యోతి సట్ల లక్ష్మీ భవాని ఫరీదా బేగం వివోఏలు కోడాటి మంజుల సంతోష, సంధ్య రాజయ్య జ్యోతి వివో ల కార్యనిర్వాహక సభ్యులు మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు

## సీతంపేట లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

హసన్ పర్తి, మే 21, ప్రభాతవార్త.



మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను హసన్ పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా మాజీ సెక్రటరీ తోకల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలకు పెంచిన గొప్ప దేశభక్తుడు రాజీవ్ గాంధీ అని, దేశ అభివృద్ధికి 20 ఏళ్ల ముందే ఐటి ప్రణాళికలు రచించిన నాయకుడని ప్రశంసించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మదన్ గౌడ్, మహేందర్ రెడ్డి ,గొర్రె కిరణ్ , గోపరాజు రమేష్, తిరుపతి పాల్గొని నివాళులర్పించారు

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలి

### వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

వర్ధన్నపేట/మే 21 ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాన మంత్రి, ఆధునిక భారత శిల్పి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ అత్యంత దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికి, కంప్యూటర్ విద్య, సమాచార సాంకేతికతను యువతకు పరిచయం చేసిన గొప్ప దార్శనికుడని ఆయన కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచపటంలో కొత్త దిశలో నడిపించాయని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం, టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదని , దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ, దేశాభివృద్ధిలో నేటి యువత భాగస్వాములు కావాలని చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, సీనియర్ నాయకులు మహ్మద్ అప్సర్ పాషా, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, వాణి కుమారస్వామి, కమిలి భీమా నాయక్, కాంగ్రెస్ నాయకులు ఈగ దామోదర్, అన్వర్ పాషా, బాబులాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి శ్రీకాంత్, తుమ్మల హరీష్‌తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కేరళ బ్యాండ్ మేళాను ఏర్పాటు చేస్తున్న భక్తులు

### అమ్మవారి తృతీయ వార్షికోత్సవానికి అశేష స్పందన..

### ఆలయ కమిటీ అధ్యక్షులు తోట బాబన్న

వరంగల్ మే 21 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మెట్లబావి ధన మైసమ్మ దేవాలయం ఆలయ తృతీయ వార్షికోత్సవంలో అమ్మవారి విగ్రహాల ఊరేగింపు ఏర్పాటుకు మాడిశెట్టి శ్రీనివాస్ శ్రీవాణిలు ముందుకు రావడం సంతోషమని ఆలయ కమిటీ అధ్యక్షులు తోట బాబన్న ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆలయాన్ని పునః ప్రారభించి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి అమ్మవారి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలలో కేరళ బ్యాండ్ మేళకు భక్తులు ముందుకు రావడం అమ్మవారి కృపకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారి కుటుంబంకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరారు. గతంలో ద్వితీయ వార్షికోత్సవంలో కూడా ఇదేవిధంగా కేరళ బ్యాండ్ మేళంను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అమ్మవారి వార్షకోత్సవంలో పాలు పంచుకునే భక్తులు నేరుగా లేదా ఫోనే ద్వారా సంప్రదించ వచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మెంగని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సదిరం క్యాంప్ లో కలెక్టర్ తనిఖీలు

### సదిరం సర్టిఫికెట్ త్వరగా అందజేయాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ సిటి మే21 ప్రభాతవార్త



సదరం సర్టిఫికెట్లు త్వరితగతిన అందజేయాలి హన్మకొండ కలెక్టర్, గ్రేటర్ వరంగల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. ఎంజీఎం, కంటి ఆసుపత్రిలో ప్రత్యేక సదరం, యూడీఐడీ క్యాంప్ లను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగరంలోని ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, అసెస్మెంట్ ప్రక్రియ, డేటా అప్లోడ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వీలైనంత త్వరగా అక్కడికక్కడే సదరం సర్టిఫికెట్లు జారీ చేసే విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఎవరు మధ్యవర్తిత్వం వ్యవహరించకూడదని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదరం సర్టిఫికెట్లు, యూడీఐడీ కార్డులను అత్యంత వేగంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా చల్లని తాగునీరు, కూర్చోవడానికి కుర్చీలు, వీల్ చైర్లు, ప్రత్యేక కౌంటర్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన అనంతరం, లబ్ధిదారుల డిజిటల్ యూడీఐడీ కార్డులను వారి ఇళ్లకు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా చేరేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమాజంలో వెనుకబడిన దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందేలా వైద్యారోగ్య, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏలాంటి దళారి వ్యవస్థ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఉద్యోగస్థులుఎవరు గైర్హాజరు కాకుడదని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డీఆర్డీఓ, ఎంజిఎం, కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ లు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ టెక్స్ టైల్ పార్క్ లో60 లక్షలతో రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు, టౌన్‌షిప్ పార్కుకు శంకుస్థాపన.

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి

గీసుగొండ 21 మే ప్రభాతవార్త.



వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం శాయంపేటలో టెక్స్టైల్ పార్కు పరిధిలో రాజీవ్ గాంధీ టౌన్షిప్ పార్కు అదేవిధంగా రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్టాపనకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ నిధులు రూ: 60 లక్షలతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ విగ్రహం అలానే టౌన్షిప్ పార్క్ నిర్మాణానికి పరకాల శాసనసభ్యులు, కూడా చైర్మన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని శాస్త్రోక్తముగా ఈ రోజు శంకుస్థాపన చేశారు. ఈ మహోత్సవంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా , వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు అయ్యూబ్ అలీ, మాజీ మేయర్ గుండు సుధారాణి , వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు. వీరితో పాటు కుడా అధికారి (పి.ఓ) అజిత్ రెడ్డి కూడా హాజరయ్యారు. వీరంతా పాల్గొనడం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శంకుస్థాపన ఉత్సవం మహా ఘనంగా జరిగింది. టౌన్‌షిప్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేలా ఈ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాడి శివ సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇండ్ల రవి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బీమాగాని సౌజన్య సమన్వయ కమిటీ సభ్యులు ఆకుల రుద్రప్రసాద్ సర్పంచ్ గాలి యాకయ్య ఉప సర్పంచ్ ఊరుగొండ అనిత మురళి గ్రామ పార్టీ అధ్యక్షులు జూల రమేష్ మాజీ ఎంపిటీసీ కాగిత బిక్షపతి వార్డ్ సభ్యులు సుధమళ్ళ పవన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హెరిటేజ్ సైట్, టూరిస్ట్ ప్లేస్ పోటీలకు ఆహ్వానం

### జూన్ 12లోపు ఫోటోలు, వీడియోలు పంపాలని..

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ మే 21 ప్రభాతవార్త



వరంగల్ జిల్లాలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాల ప్రాచుర్యం కోసం "అన్ హిస్టరీ ఆఫ్ హెరిటేజ్ సైట్ / టూరిస్ట్ ప్లేస్ కాంపిటీషన్ 2026" నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ పోటీల్లో భాగంగా ప్రజలు వరంగల్ జిల్లాలోని చారిత్రక ప్రదేశాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించి జియో ట్యాగ్ చేసిన సెల్ఫీలు లేదా ఫోటోలను పంపాలని సూచించారు. అలాగే కుటుంబ సభ్యులతో కలిసి హెరిటేజ్ ప్రదేశాలను సందర్శించి రూపొందించిన వీడియోలను కూడా పంపవచ్చని తెలిపారు. ఉత్తమ వీడియోలకు నగదు బహుమతులు ఉంటాయని ప్రథమ బహుమతిగా15 వేలు, ద్వితీయ బహుమతిగా 10 వేలు, తృతీయ బహుమతిగా 5 వేల నగదు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్ఫ్లుయెన్సర్లు తాము సందర్శించిన చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై ఆకర్షణీయమైన వీడియోలు రూపొందించి ప్రచారం చేయాలని అన్నారు. వరల్డ్ టూరిజం డే సందర్భంగా ఉత్తమ ఇన్ఫ్లుయెన్సర్లకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను జూన్ 12, 2026లోపు 9290010949 లేదా 7995503018 వాట్సాప్ నంబర్లకు పంపించాలని సూచించారు. పూర్తి మార్గదర్శకాల కోసం కూడా ఇదే నంబర్లను సంప్రదించవచ్చని వారు పేర్కొన్నారు.

# కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు

ఎడ్యుకేషన్ కేయూ, మే 21 ప్రభాతవార్త :



గుండ్లసింగారం గణేష్‌నగర్ ప్రాంతంలో ఎండాకాలంలో విపరీతంగా వీస్తున్న గాలులవల్ల పలుమార్లు ఆ ప్రాంతంలో లైనులకు అడ్డు తలుగుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రాంత వాసులు విజ్ఞప్తి చేయగా గురువారం యాదవనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ కనకయ్య ఆధ్వర్యంలో చెట్ల కొమ్మలను తొలగించి కరెంటు లైన్‌కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఈసందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సిబ్బందికి కాలనీవాసులు, మాజీ కార్పొరేటర్ రవినాయక్ అభినందనలు తెలిపారు.

## ధాన్యం -మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 20,953రైతుల వద్దనుంచి 1,21,063మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే 1,14,484మెట్రిక్ టన్నులను మిల్లులకు తరలించినట్లు తెలిపారు. అలాగే 17,180మంది రైతుల ఖాతాల్లోకి రూ.211కోట్లు జమ చేసినట్లు తెలిపారు. అలాగే 95,970మెట్రిక్ టన్నులు కొనుగోలుచేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు .జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు. సమీక్షా సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వరికొయ్యలు తగులబెడితే చర్యలు తప్పవు

### - వరిగడ్డి, జొన్నచేనుచొప్ప దగ్ధంచేస్తే కేసులు నమోదుచేస్తాం

### - సీఐ అబ్బయ్య

*తరిగొప్పుల, మే 21 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నగారం గ్రామంలో బుధవారం ఓరైతు తనపొలంలో వరకొయ్యలకు నిప్పంటించడం వల్ల మంటలు పక్కనే ఉన్న రైతుల పొలాలకు వ్యాపించాయి. ఈ ఘటనలో కొందరు రైతులకు చెందిన గడ్డికట్టలు, బోర్‌వైర్లు కాలిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు వెంటనే ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా నర్మెట సీఐ అబ్బయ్య మాట్లాడుతూ రైతులు ఎవరూకూడా పొలాల్లో వరకొయ్యలు, గడ్డి, మొక్కజొన్నచేను తగలబెట్టవద్దని సూచించారు. నిర్లక్ష్యంగా నిప్పంటించడంవల్ల ఇతర రైతుల పంటలు, గడ్డికట్టలు, వ్యవసాయ పరికరాలు దగ్ధమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే వరకొయ్యలు తగలబెట్టడంవల్ల భూమిలోని సహజ పోషకాలు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. భవిష్యత్‌లో పంట దిగుబడులు తగ్గేఅవకాశం ఉండటంతో రైతులు పంట అవశేషాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. అలాగే సంఘటన స్థలానికి నర్మెట సీఐ అబ్బయ్యతో పాటు తరిగొప్పుల పోలీసుసిబ్బంది చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.





## వరికోయలకు నిప్పు.. దూసుకపోయిన మంటలు

### - 20మంది రైతులకు భారీనష్టం

*బచ్చన్నపేట, మే 21 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలపరిధిలో బచ్చన్నపేట, పోచన్నపేట గ్రామాల్లో శివారులో రైతులు కష్టపడి పండించిన వరికోయలు అగ్నికి ఆహుతి కావడంతో రైతాంగంలో తీవ్ర ఆందోళన నెలకొంది. గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించి వరికోయలను పూర్తిగా దగ్ధంచేశాయి. గాలులు ఎక్కువగా వీచడంతో మంటలు అదుపు తప్పి పొలాలన్నింటికీ వ్యాపించాయి. స్థానికులు, రైతులు కలిసి మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ అప్పటికే పెద్ద ఎత్తున నష్టం సంభవించింది. సుమారు 20మంది రైతులకు చెందిన వరికోయలు కాలిపోవడంతో లక్షల్లోనష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పులుచేసి సాగుకోసం మోటర్లు, స్టార్టర్లు, పైపులు కాలిపోవడంతో తమ కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనావేసి రైతులకు తక్షణ పరిహారం అందించాలని వారు కోరుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు సేకరించారు.





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం కావాలి

### - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*జనగామ టౌన్, మే 21 ప్రభాతవార్త :*

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహనిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని మండలాల వారీగా సమీక్షిస్తూ, స్లాబ్‌స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను తుది దశకు తీసుకురావాలన్నారు. ప్రతీమండలంలో 20ఇళ్లను పూర్తిచేయాలన్నారు. అలాగే జూన్ 2కల్లా వెయ్యిఇళ్లను గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పూర్తైన ఇందిరమ్మ ఇంటికి ఐహెచ్చెచ్ఎల్ ఖచ్చితంగా ఉండాలన్నారు. ఆవిధంగా ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, గృహనిర్మాణ శాఖ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయ సమావేశాలు నిర్వహించి పరిశీలించాలన్నారు. స్వయంసహాయక సంఘాల ద్వారా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల కోసం రుణాలను ఇప్పించాలన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లకోసం ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ పీడీ మాతృనాయక్, జెడ్పీ సీఈవో రంగారావు, డిఈలు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలు, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### - ఫైట్‌ఫర్ బచ్చన్నపేట సభ్యుడు మహ్మద్ అఫ్రఫ్

*బచ్చన్నపేట, మే 21 ప్రభాతవార్త :*

దేశంలో ఆవుకు విశిష్టస్థానం ఉందని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఆవును కేంద్రప్రభుత్వం జాతీయజంతువుగా ప్రకటించాలని ఫైట్ ఫర్ బచ్చన్నపేట సభ్యుడు మహ్మద్ అఫ్రఫ్ డిమాండ్ చేశారు. బచ్చన్నపేటలో గురువారం నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గోమాతకు ప్రత్యేక గౌరవంఉందన్నారు. పూర్వకాలంనుంచి ఆవును పవిత్రంగా భావిస్తూ పూజిస్తున్నారని తెలిపారు. పాలు, పెరుగు, నెయ్యివంటి పోషకాహార పదార్థాలతోపాటు వ్యవసాయానికి కూడా ఆవుఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థలో ఆవు కీలకపాత్ర పోషిస్తోందని, రైతులకు ఆవు ఒకఆస్తి వంటిదన్నారు. గోసంరక్షణ కోసం ప్రభుత్వం మరింత కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా గోశాలలకు ప్రోత్సాహంకల్పించి, నిరాశ్రయ పశువుల సంరక్షణకు ప్రత్యేకనిధులు కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. భారతదేశంలో పులిని జాతీయజంతువుగా ప్రకటించినట్లే, ఆవునుకూడా జాతీయజంతువుగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రజలు గోసంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికయువకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్ తొలగించవద్దు

*నర్మెట, మే 21 ప్రభాతవార్త :*

ఉపసర్పంచ్‌లకు కల్పించిన చెక్‌పవర్‌ను ప్రభుత్వం రద్దు చేయరాదని కోరుతూ నర్మెట మండలంలోని ఉపసర్పంచ్‌లు గురువారం ఎంపీడీవో కావ్యశ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో సర్పంచ్‌లతోపాటుగా పంచాయతీ కార్యదర్శి చెక్‌పవర్ కల్పించడంతో గ్రామాలలో అక్రమాలు చోటు చేసుకోవడంతోపాటు గ్రామఅభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ చెక్‌పవర్‌ని ప్రభుత్వంరద్దు చేయనున్నట్టు వస్తున్న వార్తలనేపథ్యంలో తాము వినతిపత్రం అందజేస్తున్నామని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించని యెడల చెక్‌పవర్ రద్దుచేస్తే తాము ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం రద్దు ఆలోచనను విరమించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మూల కిరణ్‌గౌడ్, కొలెపాక స్వామి, లత, అనిల్‌కుమార్, కృష్ణారెడ్డి, ఆలేటి విజయ, ఇట్టబోయిన నరేష్ పాల్గొన్నారు.



# మక్కల కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలి

**-కలెక్టర్ సత్యశారద**

నెక్కొండ, మే 21, ప్రభాతవార్త

మక్కల కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు .గురువారం నెక్కొండ మండలంలోని పనికర మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పనికర కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. రైస్ మిల్లర్లపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్



రాధాకృష్ణ రైస్ మిల్లును కూడా సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, రైతుల ధాన్యాన్ని దించడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యజమానికి సూచించారు. అనంతరం నెక్కొండలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈసారి మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చినందున రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా హమాలీల సంఖ్యను పెంచి, సరుకును సురక్షితంగా గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సెంటర్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, డీసీఓ నీరజ, డీఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డీసీఎస్ఓ కిష్టయ్య, డీఆర్‌డీఓ నాగ పద్మజ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త



ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధికూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు. ఉపాధి పనులను పరిశీలించిన అనంతరం సర్పంచ్ వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పూటే పనులకు వచ్చి త్వరగా వెళ్లాలన్నారు. ముఖ్యంగా త్రాగునీరు, టెంటు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఏమాత్రం అస్వస్థతకు గురైన వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలన్నారు. వైద్య సిబ్బంది సైతం అందుబాటులో ఉండి తగు సేవలు అందివ్వాలన్నారు. ఉపసర్పంచ్ మేర్గు బాబు, కొర్ర మోహన్, మేర్గు రాజు, సముద్రాల బిక్షం, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి సురేష్, ఆశా కార్యకర్తలు పద్మ, లలిత, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఈ విజయం అణగారిన వర్గాల బీసీలదే

**-సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయం**

**-సామాన్య ప్రజలకు సుప్రీం కోర్టుపై నమ్మకం పెరిగింది**

నల్లబెల్లి, మే 21, ప్రభాతవార్త



నాలుగున్నర దశాబ్దాల కాలం నుండి దేశవ్యాప్తంగా కులగనలను చేపట్టాలని అనగారిన వర్గాలు బీసీల వర్గాలు అనేక రకాల పోరాటాలు ఉద్యమాలు చేసిన నేపథ్యంలో బుధవారం భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా కులగనగన చేయాల్సిందేనని అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని ఈ విజయం అణగారిన వర్గాల బీసీలదే అని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగనన విషయంలో జాప్యం చేస్తూ కాలం వెళ్లబుచ్చి రాష్ట్రాలపై నెట్టివేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసినప్పటికీ. అదేవిధంగా దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రమే కులగనన చేపట్టాలని వారి వైఖరిని తెలియజేయకుండా దాటవేస్తూ ఇన్నాళ్ల దోబూచులాడారు. ఈ నేపథ్యంలో భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు బుధవారం ఫైవ్ మెన్ బెంచ్ కమిటీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిందేనని అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వాలకు మొట్టికాయ వేస్తూ పురమాయించి ఆదేశాలు జారీ చేయడం పట్ల సామాన్య ప్రజలకు సుప్రీంకోర్టు పై మరింత నమ్మకం కలిగిందని ఆయన స్పష్టం చేశారు. గత నాలుగున్నర దశాబ్దాల పైబడి దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాల్సిందే అని అణగారిన వర్గాలు బీసీ సంఘాల నాయకులు అనేక ఉద్యమాలు చేపట్టిన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ తీర్పునివ్వడం అభినందనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా లెక్కల తో పాటు కుల గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. కులగనలపై స్పష్టమైన తీర్పు విడుదల చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిన సుప్రీంకోర్టు కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఎస్సీబాయ్స్ హాస్టల్ భవనంలోకి మార్చాలి

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త



అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఎస్సీ భవనంలోకి మార్చాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణికి గురువారం వినితపత్రం అందజేశారు .అనంతరం జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ కేంద్రంలోని మహేశ్వరంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు అద్దె భవన్లో ఉంటూ తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. అట్టి పాఠశాల విద్యార్థులకు నర్సంపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న( వల్లభ్ నగర్) ఎస్సీ బాయ్స్ హాస్టల్ భవనంలోకి మార్చి విద్యార్థులకు మార్చి అవకాశాలు కల్పించాలని విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలి

**-మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్**

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త



ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. గురువారం నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డులో గల టిఫిన్ సెంటర్‌లో ఆరోగ్యానికి హాని చేయని బయోకవర్లను చైర్మన్, కమిషనర్ కాటం భాస్కర్ అందించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో ఆ తర్వాత ప్రజల్లో కొంత మార్పు మొదలైందని,ప్లాస్టిక్ కవర్లకు బదులు బయోడిగ్రేడబుల్ కవర్లను వాడుతూ ప్రజలు తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత నర్సంపేటగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ ప్లేట్స్ ,కవర్ల లో వేడివేడి ఆహారం తినవద్దని,అనారో గ్యసమస్యల తో పాటు క్యాన్సర్ బారిన పడవద్దని అన్నారు. ఏర్పాటు చేసిన ˆబయో ఆరోగ్య కవర్లు వాడుతూ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థ నిర్వాహ కుడు ఎర్రబోయిన రాజశేఖర్, కౌన్సిలర్ మనీషా, జాతీయ గుర్తింపుగ ఉప్పలయ్య హోటల్ యజమాని శ్రీనివాస్,కస్తమర్లు పాల్గొన్నారు.

## ఐటిరంగంలో రాజీవ్ సేవలు చిరస్మరణీయం

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త

దేశంలో ఐటి రంగానికి స్వర్గీయ రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ అన్నారు. దేశ దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ నాడు సాంకేతిక రంగంలో రాజీవ్‌గాంధీ తీసుకున్న విప్లవాత్మక చర్యలు నేటికి నిలిచి ఉన్నాయన్నారు. ఆయన చూపిన మార్గం నేటికి ఆదర్శనీయమన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మొగిళి వెంకటరెడ్డి, తప్పెట రమేష్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కంది కృష్ణచైతన్యరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల కోశాధికారి ఆరోగ్యం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి మంచి నీరందించడమే లక్ష్యం

దుగ్గొండి, మే 21, ప్రభాతవార్త



దుగ్గొండి హ్యాబిటేషన్ తొగరురామయ్యపల్లెలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో నల్లాల బావి నుంచి గ్రామంలోని వాటర్ ట్యాంక్ వరకు కొత్త పైపులైన్ ఏర్పాటు పనులను పూర్తి చేసినట్లు సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ తెలిపారు. పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పనులను చేపట్టి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ పైపులైన్ ఉపయోగపడుతుందన్నారు. వేసవికాలంలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగానే ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించేందుకు పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంట్రా ఏఈ మంగ్యా, పంచాయితీ కార్యదర్శి వైనాల రాజు, గ్రామ పెద్దలు పల్లె శ్యామ్, దద్దనాల యుగంధర్, జైపాల్ రెడ్డి, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

దుగ్గొండి, మే 21, ప్రభాతవార్త



మండలంలోని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ బావ తొగరు స్వామి గురువారం అనారోగ్యంతో మృతిచెందగా వారి అంతిమయాత్రలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ ఆర్ఎస్ఎస్ కన్వీనర్, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ నాయకులు, మాజీ సర్పంచ్లు ,సర్పంచ్లు ,మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు

**-జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్**



**మహబూబాబాద్ రూరల్, మే21, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని దీప్తి హాస్పిటల్, పొనుగోటి హాస్పిటల్, వెన్నెల హాస్పిటల్, వీరభద్ర ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డియంహెచ్‌వో మాట్లాడుతూ రోగుల ప్రయోజనార్థం ప్రతి సేవకు సంబందించిన రుసుమును స్థానిక భాషలో అందరికి కనిపించేలా ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బయెమోడికల్, పొల్యూషన్ తదితర అవసరమైన లైసెన్స్‌లను స్పష్టంగా కనిపించే ప్రదేశంలో ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రిలో అగ్నిమాపక శాఖ 112, పోలీస్ 100, అత్యవసర సేవలు 108 నెంబర్లను ప్రదర్శించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షల అనుమతి పొందిన రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపడం చట్టరిత్య నేరమని స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాలన్నారు. ఫామ్-ఎఫ్ ఏ రోజువి ఆ రోజే ఆన్‌లైన్ చేయాలని, చేసిన వాటన్నింటిని ప్రతి నెల 5లోపు జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో సమర్పిం చాలని ఆదేశించా రు. ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ అమర్చుకోవాలని, ఆసుపత్రి మెనేజ్‌మెంట్ ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఓఎంహెచ్‌ఎన్ డాక్టర్ విరాజిత, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.






# దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహనీయుడు రాజీవ్‌గాంధీ

**-ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి**

**-నివాళులు అర్పించిన వెంకట్‌నాయక్, ఉమామురళినాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నాడు దేశంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ ఆర్థిక స్థితిని గాడిలో పెట్టిన మహనీయుడని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూక్య ఉమామురళినాయక్ అన్నారు. గురువారం రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని గుమ్మునూరు బైపాస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతిరమేష్‌నాయక్‌తో కలసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటుహక్కు వయోపరిమితిని 21నుండి 18సంవత్సరాలకు తగ్గించి అనేక మంది యువకులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా కృషిచేశారని, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. భారతదేశాన్ని ఆధునికతవైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకునిగా, సాంకేతిక రంగం టెలికమ్యూనికేషన్ యువత సాదికారతకు రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య, కౌన్సిలర్‌లు కాటా భాస్కర్, రాజు, ఓబీసీ సెల్ చైర్మన్ లింగాల వీరభద్రంగౌడ్, నీరుటి లక్ష్మినారాయణ, శంకర్‌నాయక్, చరణ్, రాజు, చెన్న సీతారాములు, గాడిపెల్లి వెంకన్న, అల్లి దుర్గేష్, రాముసాయక్, విజయలక్ష్మి, లక్ష్మి, ఖలీల్, గఫూర్, రమేష్, శివ, రంజిత్, యుగంధర్ రెడ్డి, గిరిధర్ గుప్తా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

**బయ్యారం, మే21, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బయ్యారం, జగ్గుతండా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు గుగులోతు శాంతికిషన్‌నాయక్, బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపిపి గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేసిన దార్శనిక నాయకుడిగా రాజీవ్‌గాంధీ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పెర్కొన్నారు. ఐటి రంగానికి పునాది వేసి టెలికమ్యూనికేషన్ విప్లవానికి నాంది పలికిన నాయకునిగా రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజీవ్‌గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలు నేటికి ఆదర్శప్రాయమన్నారు. ఉపసర్పంచ్‌లు ఎనుగుల ఉమ, గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు సరిత, వీరారెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు, గండ్రాతి యాకేష్, ఈసం పావని, దుర్గారావు, లక్ష్మి, సత్తిరెడ్డి, భద్రయ్య, క్రాంతి, సూర్యనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ

**బయ్యారం, మే21, ప్రభాతవార్త:**




మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, జగ్గుతండా సర్పంచ్ జయంతి వెంకటకృష్ణలు ఆసుపత్రిలోని రోగులకు డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. బయ్యారం ఉప సర్పంచ్ ఎనుగుల ఉమ, జగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, నాయిని శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సరిత, జగ్గుతండ వార్డు సభ్యులు యాకేష్, పావని, దుర్గారావు, లక్ష్మి, సత్తిరెడ్డి, భద్రయ్య, జనార్ధన్, వెంకటేశ్వర్లు, క్రాంతి, భవాని, సూర్యనారాయణ, మల్లయ్య, సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**గార్ల, మే21, ప్రభాతవార్త:**



భారతరత్న, భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్ సీతంపేట రోడ్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి, పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో డోర్నకల్ రోడ్‌లోని తిర్లాపురం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహాలకు వేర్వేరు కార్యక్రమాల్లో నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆధునికతవైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకునిగా, సాంకేతిక రంగం టెలికమ్యూనికేషన్ యువత సాదికారతకు రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహ్మద్ జరీనా బేగం, పార్టీ జిల్లా నాయకులు వెంకటరెడ్డి, శంషాద్‌బేగం, సుందర్, మాల వెంకట్రావు, రాముగౌడ్, శ్రీను, రాంసింగ్, కృష్ణగౌడ్, శ్రీను, గంగ, వాస్య, ప్రసాద్, రాము, ప్రశాంత్, యాకుబ్‌పాషా, మోహిన్, కుమార్‌గౌడ్, శ్రీను, పిచ్చయ్య, రామ్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, రహిం, భద్రాద్రి, రెడ్డి, రవిగౌడ్, బాబు, మధు, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

**బయ్యారం, మే21, ప్రభాతవార్త:**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 35వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికి సర్పంచ్ ప్రవీణ్‌నాయక్, ఇతర కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిగా టెక్నాలజిని పరిచయం చేసి సమాచార సాంకేతిక పితామహుడిగా రాజీవ్‌గాంధీ పేరు పొందారన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలని, దేశ భవిష్యత్తు కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ చాగర్లమూడి భాస్కర్, కారుపోతుల రామ్మూర్తి, గ్రామపెద్దలు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించాలి

**-సిగ్నల్ పాయింట్‌లను ప్రారంభిస్తున్న ఎస్పి శబరీష్**

**మహబూబాబాద్ టౌన్, మే21, ప్రభాతవార్త:**

వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పి శబరీష్ అన్నారు. గురువారం పట్టణంలోని నెహ్రుసెంటర్‌లో, మథర్ థెరిస్సా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్లను ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న వాహన రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ సిగ్నల్ వ్యవస్థను అమలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా ట్రాపిక్ సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. రెడ్ సిగ్నల్ వద్ద వాహనదారులను ఆపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రజలను కోరారు. డిఎస్పి తిరుపతిరావు, టౌన్ సీఐ రఘుపతి రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్, ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంటాలు పెట్టరు లారీలు రావు రోజుల తరబడి రైతుల పడిగాపులు

నెల్లికుదురు మే 21 ప్రభాతవార్త :

ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతన్న ధాన్యాన్ని మార్కెట్లో విక్రయించడానికి అంతకంటే ఎక్కువ కష్టం పడాల్సి న పరిస్థితి ఇతర మండలాలతో పాటు నెల్లికుదురు మండలంలో ఏర్పడింది వరి ధాన్యం పండించిన రైతన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో గిట్టుబాటు ధరతోపాటు బోనస్ వస్తుందని ఆశించి మార్కెట్లో కి ధాన్యం తెచ్చుకున్న రైతన్నకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి సకాలంలో గన్ని బస్తాలు రాకపోవడం, కాంటాలు నిర్వహించకపోవడం ఒక కారణమైతే కాంటాలు పెట్టిన ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడానికి లారీల కొరత మరొక కారణం వెరసి రైతన్న ఇన్ని ఇబ్బందులలో అసహనానికి గురవుతూ నలిగిపోతున్నాడు అందుకు నిదర్శనం మండలంలోని మునిగల వీడు, శ్రీరామగిరి, బ్రాహ్మణ కొత్తపల్లి తోపాటు మిగతా గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు



కేంద్రాలు ఉన్నాయి ఇటీవల జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లాఎస్పీ డా" శబరిస్ మండలంలో కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను సుడిగాలి పర్యటన ద్వారా తనిఖీలు నిర్వహించి సంబంధిత అధికారులకు చివాట్లు పెట్టడంతో కొంతమేర కదలిక వచ్చిన పూర్తి స్థాయిలో అది కనపడటం లేదు ఇదిలా ఉండగా రైస్ మిల్లర్లు కటింగ్ ల పేరుతో రైతులను గుల్ల చేస్తున్నారని వాపోతున్నారు

**కోత లేకుండా డబ్బులు ఇప్పించండి**

తుప్పతూరి నాగేష్ నేను 332 బస్తాల ధాన్యం (132 క్వింటాలు) మునిగలవేడు ఐకెపి కొనుగోలు కేంద్రానికి తెచ్చి కాంటాలు నిర్వహించి లారీలు రాకపోవడంతో స్వతహాగా ట్రాక్టర్ల ద్వారా మదన తూర్తి ముక్తీశ్వర రైస్ మిల్ మిల్లుకు తరలించాను కానీ రైస్ మిల్ యాజమాన్యం ఒక్కో బస్తాకు మూడు కేజీల చొప్పున కోత విధిస్తా మని చెబుతున్నారు అదేవిధంగా ధాన్యం కాంటాలు పెట్టి 12 రోజులు గడిచిన నేటి వరకు ఖాతాలో డబ్బులు జమ కాలేదు ఈ విషయమై జిల్లా గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అధికారులు స్పందించి నా ధాన్యం కోత విధించకుండా డబ్బులు జమ అయ్యేలా చూడాలి

**కటింగ్ ల పేరుతో మిల్లర్ల దోపిడి :**

సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ధాన్యం బస్తాల కటింగ్ ల పేరుతో మిల్లర్లు రైతులను దోపిడీకి గురి చేస్తున్నారు రైతుల



అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారు కాంట్రాక్టర్లు లారీలు సమకూర్చకుండా రైతులు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించుకున్న మిల్లర్లు బస్తాలు దిగుమతి చేయడంలో రోజుల తరబడి జాప్యం చేస్తున్నారు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతులకు ఇబ్బందులు కలగా కుండా చొరవ చూపాలి

# తనయ చిల్డ్రన్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## మంత్రి శ్రీధర్ బాబు

మే 21 (ప్రభాత వార్త ) సుబేదారి :

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు హాజరయ్యే భక్తుల కోసం తనయ చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి రాసిజ్ఞా రెడ్డి, అర్జున్ రెడ్డి,హర్షవర్ధన్,హన్మకొండ జిల్లా సుబేదారి ఎక్సైజ్ కాలనీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో తనయ చిల్డ్రన్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.



మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు.తనయ చిల్డ్రన్ హాస్పిటల్ యజమాన్యం చేస్తున్న సామాజిక సేవను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తనయ చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి రసిజ్ఞా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్ కుమార్, భారతి, హాస్పటల్ సిబ్బంది.భక్తులు పాల్గొన్నారు.



# యువ పార్లమెంట్లో మోడల్ విద్యార్థుల ప్రతిభ

నెల్లికుదురు మే 21 ప్రభాతవార్త :

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో నిర్వహించిన యువ పార్లమెంట్ లో నెల్లికుదురు మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



కనపరిచారని ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్నేహాబరీష్, డీఈఓ సత్యనారాయణమూర్తి అనుమతితో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జరిగిన యువ పార్లమెంటులో పాఠశాల 8వ తరగతి విద్యార్థి ప్రవస్తిని పార్లమెంటు స్పీకర్ గా హాసిని, మనస్వి లతోపాటు ఏడవ తరగతి విద్యార్థి సిరివెన్నెల ప్రతిపక్ష పాత్ర పోషించి అందరి ప్రశంసలు అందుకున్నారన్నారు విద్యార్థుల అద్భుత ప్రతిభ కు నేతృత్వం వహించిన అంజుమ్ సుల్తానాకు అభినందనలు తెలిపారు

# ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎటపాక మండలం తోటపల్లి గ్రామానికి చెందిన సాయికిరణ్ (28) అనే యువకుడు మృతి చెందాడు ఇసుకలోడుతో ట్రాక్టర్ నడుపుతూఉండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా కొట్టింది సాయికిరణ్ పై ట్రాక్టర్ పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రున్ని వైద్యశాలకు తరలించగా అతను మృతి చెందినట్లు డాక్టర్ ధ్రువీకరించారు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం ఏఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# తొర్రూరు వార్త

# పెండింగ్ పనులు వేగవంతం చేయండి

నెల్లికుదురు మే 21 ప్రభాతవార్త :

మండలం లోని గ్రామాలలో ఎన్ ఆర్ ఈజీఎస్ పనులతో పాటు ఇతర సివిల్ వర్కులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక



ఎంపీడీవో సింగారపు కుమార్ సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు గురువారం పెండింగ్ పనులపై వారికి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామాలలో పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనాలు పాఠశాల భవనాలు ప్రహరీ గోడలు మరుగుదొడ్లు పంచాయతీ భవనాలు, నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ బానోతు పద్మ , పి ఆర్ డి ఈ రాజశేఖర్, సర్పంచులు పులి వెంకన్న, వీరన్న నాయక్, జనార్దన్ రెడ్డి, నరసింహా నాయక్, అంగన్వాడి సూపర్వైజర్లు సరిత, సునీత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# తెలంగాణ రక్షణ సేన మానుకోట జిల్లా ఇంచార్జీగా నలమాస శ్రీకాంత్ గౌడ్

ఇనుగుర్తి, మే 21, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండా పండుగలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ రక్షణ సేన అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా, నియోజకవర్గ స్థాయి ఇంచార్జీలను ప్రకటిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసే దిశగా అడుగులు వేశారు. పార్టీపై అత్యంత విశ్వాసం, విధేయత కలిగిన నాయకులకు ప్రాధాన్యతనిస్తూ, మహబూబాబాద్ జిల్లా బాధ్యతలను ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామానికి చెందిన డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ కు అప్పగించారు. కష్టకాలంలో జాగృతి సంస్థ ద్వారా కవితకు వెన్నంటి ఉండి, పార్టీ పట్ల నిబద్ధతను చాటుకున్న శ్రీకాంత్ గౌడ్ సేవలను గుర్తించిన అధినేత్రి, ఆయనకు జిల్లా స్థాయి కీలక బాధ్యతలను కట్టబెట్టారు. మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జీగా సీనియర్ నాయకులు గంధసిరి వేణును, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీగా బోడ అనిల్ నాయక్ను నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని ప్రతి పల్లెలో టీఆర్ఎస్ జెండా రెపరెపలాడించడమే లక్ష్యంగా తాజా నియమితులైన ఇంచార్జీలు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. తమపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు శ్రీమతి కల్వకుంట్ల కవితకు నూతన ఇంచార్జీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగనున్నట్లు వారు వెల్లడించారు.



## మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

<u>*మే 21, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :*</u>

ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నగర ప్రజలకు ఉపశమనం కల్పించే దిశగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఏ నగరంలో లేని విధంగా వినూత్నంగా ఏర్పాటు చేసిన మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్‌లను వరంగల్ పశ్చిమ



నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో మరియు పబ్లిక్ గార్డెన్స్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన మిస్టింగ్ వాటర్ బస్ స్టేషన్‌లను ప్రారంభించి పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజా రవాణా వినియోగదారులకు తాత్కాలిక శీతల వాతావరణాన్ని కల్పించేందుకు ఈ ప్రత్యేక మిస్టింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలు ప్రస్తుతం ప్రాంతీయ వాణిజ్య, వ్యాపార మరియు సేవా కేంద్రాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. పరిసర గ్రామీణ, ఉపనగర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఈ నగరాలకు రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. వీరిలో అధిక శాతం మంది ప్రజలు బస్సులు, ఆటోలు వంటి ప్రజా రవాణా వ్యవస్థలపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. నగరాల్లో ఉద్యోగాలు, విద్య, వైద్య సేవలు తదితర అవసరాల కోసం ప్రజలు ఎక్కువగా బస్ సర్వీసులను వినియోగిస్తున్న నేపథ్యంలో బస్ స్టాప్‌లు, వేచి చూసే ప్రాంతాల్లో రోజువారీగా భారీ రద్దీ నెలకొంటోందన్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్ సమయంలో ప్రయాణికులు తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిస్టింగ్ బస్ స్టాప్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు మిస్సింగ్ వ్యవస్థలు సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధిక పీడన నాజిల్స్ ద్వారా విడుదలయ్యే సూక్ష్మ నీటి బిందువులు గాలిలో ఆవిరైపోతూ పరిసర ప్రాంత ఉష్ణోగ్రతను సుమారు 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గించగలరని వివరించారు. ఈ మిస్సింగ్ వ్యవస్థల ప్రధాన ఉద్దేశం బస్ స్టాప్ పరిసర ప్రాంతాలలో తాత్కాలికంగా చల్లని వాతావరణాన్ని సృష్టించి ప్రయాణికులకు సౌకర్యవంతమైన అనుభూతిని కల్పించడమేనని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, నాయకులు బిన్నీ, లక్ష ్మణ్, తోట పవన్, మనోహర్, అధికారులు, విద్యావన అధికారి రమేష్ , ఈఈ రవికుమార్, డిఈ రాజ్ కుమార్, ఏఈ హరి తదితర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## సరస్వతీ అంత్య పుష్కరాలకు మొదటిరోజు 80 ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్. భవానీ ప్రసాద్**

<u>*మే 21 , ప్రభాతవార్త , హన్మకొండ టౌన్ :*</u>

అత్యంత పవిత్రమైన సరస్వతి పుష్కరాలు 2026 పురస్కరించుకొని కాలేశ్వరం వెళ్లే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీస్ లని విజయవంతంగా నడుపుతుంది. గురువారం అనగా 21 .0 5 .2026 సాయంత్రము( 19 .00 ) 7 గంటల వరకు మొత్తము 80 బస్సులు నడపగా 2648 మంది ప్రయాణికులు ప్రయాణించినారు. హనుమకొండ నుంచి కాలేశ్వరం రూట్ లో వరంగల్ రీజియన్ పరిధిలో తొమ్మిది డిపోల నుండి 52 బస్సులు నడపగా 2201 మంది ప్రయాణికులు కాలేశ్వరం కి చేరుకున్నారు. అదేవిధంగా భూపాలపల్లి నుండి కాళేశ్వరం కి 28 బస్సులు 447 మంది ప్రయాణికులు ప్రయాణించినారు. మొత్తము 80 బస్సులు 2648 ప్రయాణికులు ప్రయాణించినారు. భక్తుల రద్దీని ఆర్టీసీ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు అని అన్నారు. భక్తులందరూ ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా వరంగల్ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ కోరారు.



## పనుల ప్రగతి పై సమీక్ష

<u>*గూడూరు, మే 21, ప్రభాతవార్త*</u>

మండలంలో నూతన పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ పథకం కింద మండలానికి మొదటి దశలో మంజూరైన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదేవిధంగా ప్రభుత్వం కొత్తగా ఇవ్వనున్న చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తుల సేకరణ సక్రమంగా జరిగే విధంగా సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు కృషి చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో పృథ్వీరాజ్ కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో కూలీలకు పనులు కల్పించాలని, అదేవిధంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 22న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా సమావేశానికి మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలను తరలించడానికి సర్పంచులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హౌజింగ్ ఏఈ ప్రవీణ్ కుమార్, ఏపీవో బన్సీలాల్, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

<u>*గూడూరు, మే 21, ప్రభాతవార్త*</u>

గూడూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తంగెళ్లపల్లి వెంకన్న కుటుంబ సభ్యులను టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వం పక్షాన రూ. 50 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోత్ సునీతకొమ్మాలు నాయక్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, డిసిసి కార్యదర్శి శివరాత్రి సంపత్, ఉపసర్పంచ్ చంటి స్వామి, టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, నాయకులు బిక్షమయ్య, రాజేందర్, వెంకటరెడ్డి, రాములు, ఎలమందల శ్రీను పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం - మరొకరి ప్రాణాలు కాపాడుదాం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్**

<u>*పరకాల మే 21 (ప్రభాత వార్త )*</u>

అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం బిజెపి పట్టణ శ్రేణులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, బిజెపి నాయకులు మెంతుల సురేష్, సంఘ నరేష్, కుంటమల్ల గణేష్, తడక పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.






## ఆదివాసుల పోరుకేక విజయవంతం చేయాలి

<u>*గంగారం, మే 21, ప్రభాతవార్త*</u>

జూన్ 3న కొత్తగూడలో నిర్వహించనున్న ఆదివాసుల పోరుకేక భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా నాయకులు



కోరారు. గంగారం మండలంలోని 12 గ్రామపంచాయతీల సర్పంచ్‌లతో కలిసి గురువారం సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు, అస్తిత్వ పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ మహాసభకు ఆదివాసిలు పెద్దెత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగారావు, కార్యదర్శి కల్తీ శేఖర్, మండల తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్, వైస్ ప్రెసిడెంట్ మునేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేశ్వర్ రావు, ఎల్లయ్య, సర్పంచ్‌లు రాము, లక్ష ్మణ్ రావు, వీరభద్ర, స్వరూప, సంధ్యారాణి, పార్వతమ్మ, రామారావు, సురేష్, సుధాకర్, కృష్ణారావు పాల్గొన్నారు.

## మర్రిగూడెం లో రాజీవ్ వర్ధంతి

<u>*గంగారం, మే 21,ప్రభాతవార్త*</u>

మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని



రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరోజన జగ్గారావు మాట్లాడుతూ దేశంలో స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయడానికి పంచాయితీ రాజ్ వ్యవస్థకు చట్టబద్ధత కల్పించి, కంప్యూటర్, టెలికాం విప్లవానికి పునాదులు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దెల సాంబయ్య, మర్రిగూడెం సర్పంచ్ మేడ స్వరూప సారయ్య, ఉప సర్పంచ్ సువర్ణపాక దీపక్, వార్డు సభ్యులు కిరణ్మయి దీనెష్, మద్దెల లక్షి ్మ సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపెల్లి తనీషా, సువర్ణపాక సమ్మరావు, సువర్ణపాక లక్ష్మీ ్మనర్సు, బొల్లెపెల్లి నాగేశ్వరావు, హైమద్, సువర్ణపాక సురేందర్ లు పాల్గొన్నారు.

## సీఈవో సుమ్మిట్ కు రవికుమార్ ఎంపిక

<u>*కాజిపేట్ మండల్ మే21(ప్రభాతవార్త)*</u>

ఆంద్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను కలిపి ఎల్ఐసి లో సౌత్ సెంట్రల్ జోన్‌అంటారు. భారతీయ జీవిత భీమా సంస్థ వరంగల్ డివిజన్, హన్మకొండ శాఖలో వికాసాధికారిగా పనిచేస్తున్న శ్రీ కె.రవికుమార్ గారు మే నెలలో 1,56,98,000/ ప్రీమియం సేకరించి, అత్యున్నత ఎల్ఐసి సీఈవో సుమ్మిట్ లెవెల్4 కు అర్హత సాధించిన ఏకైక వికసాధికారిగా మూడు రాష్ట్రాలలో నిలిచారు. ఈ సందర్బంగా ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులు కె.రవికుమార్ కు ఉద్యోగం లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు

# త్రివేణి సంగమ తీరాన అంత్య పుష్కరావిర్భావం

**సరస్వతి అంత్య పుష్కరాలు..**

**సంప్రదాయానికి మించి ప్రాముఖ్యత...**

**పూజాబంధంలో మంత్రోచ్ఛరణ,**

**వేద పండితుల ప్రత్యేక పూజలు,**

**దేవతల దర్శనాలు...**

**మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త**

ప్రణీత వరదా వైణ్య గౌతమీచ సరస్వతి
సద్యః పంచ
వహం త్యత్ర ప్రయాగా త్కోటి శోధికం

కాళేశ్వరం త్రివేణి సంగమం వేద మంత్రోచ్ఛరణలతో మారు మ్రోగింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏకైక క్షేత్రం అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి సంగమంలో గురువారం ఉదయం 5.43 నిమిషాలకు పుష్కరాలు లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. గురువారం వేకువ జామునే త్రివేణి సంగమ తీరాన సరస్వతి నదికి పుష్కరుడిని ఆహ్వానించే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. త్రివేణి సంగమ క్షేత్రం, త్రిలింగ క్షేత్రం అయిన కాళేశ్వరం అత్యంత అరుదైన



ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటి వరకూ సాంప్రాదాయానికే పరిమితమైన సరస్వతి అంత్య పుష్కరాలు ఈ సారి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

**గణపతి పూజతో...**గోదావరి, ప్రాణహిత నదులు కలిసిన చోట అంతర్వాహినిగా సరస్వతి నది ఉద్భవించిన ప్రాంతంలో గురువారం ఉదయం 5.43 గంటలకు సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి. గోదావరి పుష్కరాల సమయంలో (వీఐపీ ఘాట్) సరస్వతి ఘాట్ లో సరస్వతి నది పుష్కరాలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణీ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైకోర్ట్ న్యాయమూర్తి నందా, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి, రంగారెడ్డి ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి, ట్రేడింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖులు త్రివేణి సంగమ క్షేత్రంలో సరస్వతి అంత్య పుష్కర వేడుక ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. విఘ్నాధిపతి అయిన విఘ్నేశ్వరునికి తొలి పూజలు చేసిన తరువాత సరస్వతి నది అంత్య పుష్కర మహోత్సవ వేడుకలకు అంకురార్పరణ చేశారు.

**పీఠాధిపతిచే...**అత్యంత అరుదైన సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో పుష్కర స్నానలను కూడా నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద పండితులు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శ్రీ శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పి నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం గత కొన్ని రోజులుగా అవిశ్రాంతంగా శ్రమించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పుష్కర స్నానాలు ఆచరించి చదువుల తల్లి సరస్వతి మాతా అశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# పరంపర నృత్య ప్రదర్శనలు అద్భుతం

**గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రశంసలు**

**కళాకారులను అభినందించిన గవర్నర్ దంపతులు**

**హాజరైన కంచి పీఠాధిపతి, మంత్రి శ్రీధర్ బాబు**

**మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త**

పరం పర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు ప్రత్యక్షంగా వీక్షించి కళాకారులను అభినందించారు. సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ



నృత్య ప్రదర్శనలు సభకు హాజరైన వారందరినీ అలరించాయి. కళాకారుల ప్రతిభ, నైపుణ్యం, భావ వ్యక్తీకరణ ప్రేక్షకుల ప్రశంసలను అందుకుంది. ఈ సందర్భంగా గవర్నర్ దంపతులు కళల పరిరక్షణ, అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిర్వాహకులు పరం పర సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమాన్నికంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తదితరులు వీక్షించారు.

# కాళేశ్వరంలో ఆధ్యాత్మిక శోభ

**కనులపండువగా నవరత్నమాల హారతుల వేడుక...**

**గంగా హారతి తరహాలో త్రివేణి సంగమ తీరాన సరస్వతి నవరత్నమాల హారతులు..!**

**కాశీ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆధ్యాత్మిక వైభవం....**

**వేడుకలను వీక్షించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు, కంచి పీఠాధిపతి, మంత్రి శ్రీధర్ బాబు..**

**గంటన్నర పాటు భక్తులను పరవశింపజేసిన తొమ్మిది రకాల విశిష్ట హారతులు...**

**మహాదేవపూర్, మే 21, ప్రభాతవార్త**

12 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్న త్రివేణి సంగమం వద్ద కాశీ పండుతులచే సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహించారు. ఇట్టి వేడుకలను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు, కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు వీక్షించారు సరస్వతి నవరత్నమాల స్తోత్రం తొమ్మిది హారతులు....ఓంకార హారతి పాపాలు పోగొట్టి దీపంలా నిలబెడుతుంది. నాగ హారతి సర్పదోషాన్ని పోగొట్టి సంతానాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందిపంచ హారతి దీర్ఘాయుష్షును ఇస్తుంది. సూర్య హారతి రోగాలను మాపి యోగశక్తిని, ఆరోగ్యాన్ని ఇస్తుంది. చంద్ర హారతి పాడి పంటలను, దాంపత్య సౌఖ్యాన్ని, మన: శాంతినిస్తుంది. నంది



హారతి ధర్మ బుద్ధిని, కీర్తిని, భక్తిని, యుక్తిని, శక్తిని, విద్యా బుద్ధినిస్తుంది. సింహ హారతి. ధైర్య సాహసాన్ని, నాయకత్వాన్ని, విజయాన్నిస్తుంది. కుంభ హారతి సంపదను, సంతుష్టిని, పుష్టినికోటి సుఖాలను అందిస్తుంది. నక్షత్ర హారతి నిర్మలమైన మనస్సును, సౌందర్యాన్ని, కీర్తిని అందిస్తుంది. సరస్వతి నవరత్న మాలా హారతులు వారణాసి కాశీలో గంగా హారతి ఇచ్చే 7 గురు పండితులచే వైభవంగా నిర్వహించారు. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ 9 హారతులు వీక్షించి భక్తులు కనులారా వీక్షించారు.



# ఉపాధి హామి పనులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

**చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త**

ఎలాంటి ఆటంకాలు లేకుండా జాతీయ ఉపాధిహామి పనులను సమర్ధవంతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామాన్ని కలెక్టర్ గురువారం ఉదయం సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పనితీరు వంటి వాటిని స్వయంగా పరిశీలించారు. అలాగే గ్రామంలో ఉన్నటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు రోజుకు ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం పది గంటల లోపే పనులు ముగించుకోవాలన్నారు. మస్టర్, హాజరు నమోదులో పారదర్శకత ఉండాలన్నారు. పనుల్లో నాణ్యత లేని పక్షంలో చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా కూలీలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఏమాత్రం ఇబ్బంది పెట్టవద్దన్నారు. కాంటాలు త్వరగా జరిగేలా చూడాలన్నారు. వారికి సకాలంలో గన్ని సంచులు అందించి కాంటాలు వేసి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలా కాకుండా కొనుగోలు కేంద్రాలు నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నందున రైతులు ఆందోళనకు గురికావద్దన్నారు. మిల్లర్లు సైతం నిబంధనల ప్రకారం నడుచుకోవాలి తప్పా రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి, డీసీఎస్‌వో కిష్టయ్య, డీఆర్‌డీవో నాగపద్మజ, ఏవో గోపాల్‌రెడ్డి, ఎంపిడివో వెంకటసాయిశివానంద్, ఏపీవో అరుణ, గ్రామ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, పంచాయతి కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విభాగంలో శోభాదేవికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 21 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగువిభాగ పరిశోధకురాలు బి.శోభాదేవికి విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణఅధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బి. శోభాదేవి "నల్లగొండ జిల్లా కథా సాహిత్యం" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పూర్తి చేశారు. భీమారంకు చెందిన డాక్టర్ బి.శోభాదేవి ప్రస్తుతం కమలాపూర్ ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బి.శోభాదేవిని అభినందించారు.

# కృష్ణవేణికి ఆర్థిక సహాయం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 21 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని మాచర్ల కృష్ణవేణి, జూన్ 2నుండి 5వరకు మలేసియాలోని కౌలాలంపూర్‌లో నిర్వహించనున్న ద్వితీయ ఆసియన్ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్" లో పాల్గొననున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం తరఫున రూ.25వేల ఆర్థిక సహాయాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, దివ్యాంగుల సెల్ సంచాలకులు డాక్టర్ ఎ.రాజు పాల్గొని మాచర్ల కృష్ణవేణిని అభినందించారు. అలాగే విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# గూనిపర్తిలో విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

**రూ.2 లక్షల నష్టం వాటిల్లిందన్న రైతు**

**కమలాపూర్: ప్రభాత వార్త.**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూనిపర్తి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గురువారం పచ్చి గడ్డి మేత కోసం వెళ్లిన రెండు పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాయి.గ్రామానికి చెందిన రైతు దిడ్డి తిరుపతి తన పాడి గేదెలను ప్రతిరోజులాగే మేతకు వదిలాడు. గేదెలు గ్రామ శివారులోని బతుకమ్మ వాగు వద్ద మేత మేస్తుండగా, అక్కడ ఉన్న విద్యుత్ స్తంభానికి చెందిన వైరు తెగి గేదెల పైపడి ప్రమాదవశాత్తు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి. ఒకేసారి రెండు పాడి గేదెలు చనిపోవడంతో యజమాని తిరుపతి కన్నీరుమున్నీరయ్యాడు. "పాడి పశువులే నా జీవనాధారం. వాటి పైనే కుటుంబం ఆధారపడి బతుకుతోంది. ఇప్పుడు అవి చనిపోవడంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లింది.అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ లైన్లను వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు.తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు దిడ్డి తిరుపతి ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# స్మశాన వాటికకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**పరకాల మే 21 (ప్రభాత వార్త**

)పరకాల పురపాలక సంఘం పరిధిలోని సి ఎస్ ఐ ఉన్నత పాఠశాల నుండి స్మశాన వాటికకు టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 42.50 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి పురపాలక సంఘం చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వర్షాకాలం స్మశాన వాటికకు వెళ్లేందుకు వివిధ కులాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గత 20 ఏళ్ల నుండి స్మశాన వాటిక రహదారి గుంతలమయంగా దట్టమైన ముళ్ళ పొదలు రోడ్డుకు ఇరువైపులా ఉండడంతో శవాన్ని తీసుకు పోయేందుకు పడరానిపాట్లు పడ్డారనిఅన్నారు. ఎమ్మెల్యే దృష్టికి స్మశాన వాటిక రోడ్డు దుస్థితి వివరించడంతో స్పందించి 42.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరు కావడంతో స్మశాన వాటిక రహదారి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రహదారుల మరమ్మతుకు నిధులు మంజూరు చేస్తున్నారని ప్రజాపాలన అభివృద్ధికినిదర్శనం అన్నారు. స్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యాడ శ్రీనివాస్,బండి శ్రీధర్,అల్లె దశరథం,సుదమల్ల రమేష్,గూడెల్లి సదన్,కుక్కల విజయ్,దుబాసి వెంకటస్వామి,బొచ్చు శ్యామలబాబురావు,బెజ్జంకి పూర్ణ చారి,మున్సిపల్ ఏఈ రంజిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకట్ రెడ్డి,భాస్కర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిన్నాల గోనాథ్,మంద నాగరాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోలపాక చందు,పట్టణ అధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్ కుమార్,ఏకు విద్యాసాగర్,మేరుగు శ్రీశైలం,బొచ్చు సాల్మన్,బండి సదానందం ,బొమ్మ కంటి చంద్రమోళి,మడికొండ చెంగల్,గడ్డం శివకుమార్,ఆకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# భానుడు భగభగ

**46.0 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత..!వడగాలులతో జనం విల వి**

**( పరకాల ప్రభాత వార్త )**

భానుడు తన ప్రతాపాన్ని చూపుతుండటంతో జనం ఇంటి నుంచి బయటకు రావడానికి హడలిపోతున్నారు. పరకాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు మండిపోతున్నాయి. గత వారం రోజుల నుంచి క్రమక్ర మంగా భానుడి ప్రతాపం పెరుగుతుండడంతో పగటి పూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటే జనం భయపడుతున్నారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిత్యం జనాలతో రద్దీగా ఉండే పట్టణ కూడళ్లు బోసిపోయి కనిపిస్తున్నాయి. వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఇతర కూలి పనులకు వెళ్లే వారు ఉదయం 6 గంటలకే పనులకు వెళ్లి తిరిగి మధ్యహ్నాం 2 గంటలకు ఇళ్లకు వచ్చేస్తున్నారు. పాదాచారులు ఎండ వేడిమికి గొడుగులు, తలపై టోపీలు, తువ్వాలు వంటివి కప్పుకుని రాకపోకలు సాగిస్తున్నారు. కాగా, రోజురో జుకు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. బయటకు వెళ్లేట పృుడు ఎండ నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని తాగునీటితో పాటు మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రావణాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. పరకాలలో గురువారం సుమారు 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఉన్నట్లు సమాచారం

**ఎండకు మూగజీవాలు విలవిల**

..భానుడి ప్రతాపానికి మూగజీవాలు సైతం విలవిల్లాడుతున్నాయి. ఎంత తీవ్రతను బట్టి ఎక్కడ నీడ కనిపిస్తే అక్కడ మూగజీవాలను చెట్ల కిందకు తోలి సేద తీరుతున్నారు. కాపరులు ఎండకు పలు చోట్ల పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కిందకు తోలి సేద తీరుతుండడం కనిపించింది

**ఏసీ, కూలర్లకు పెరిగిన డిమాండ్..**

.ఎండవేడిమి నుంచి తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్ల వైపు మొగ్గుచూపుతున్నారు. కొత్తవాటిని కొనుగోలు చేయడం పెరిగింది. సంపన్నులు, మధ్యతరగతి వారు ఏసీలు కొనడానికి ఎక్కువ మొగ్గు



చూపుతుండగా, పేదలు కూలర్లు కొనేందుకు చూస్తున్నారు. మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల మధ్య కూలర్లు దొరుకుతుండటంతో వాటినే ఎక్కువగా కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. గతం కన్నా ఇప్పుడు ఏసీల ధరలు గణనీయంగా పెరిగాయి. గతంలో ఏసీలు రూ.30వేలకు దొరికేవి. ఇప్పుడు రూ.40వేలకు పైగా ధరలు పలుకుతున్నాయి. ఎండలు పెరగడంతో కుండల కొనుగోళ్లు కూడా పెరిగాయి. కొత్త కుండలు తీసుకెళ్లి చల్లని నీళ్ల తాగుతున్నారు. ఎండలకు విద్యుత్ వాడకం భారీగా పెరిగింది. ఉక్కపోత నుంచి ఉపశమనానికి ప్రజలు కూలర్లు, ఏసీల వాడకంతో విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. చల్లదనం కోసం ప్రజలు శీతలపానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. మార్కెట్‌లో దొరికే మజ్జిగ, పండ్ల రసా లు, చెఱుకు రంస, కొబ్బరి బొండాలను తీసుకునేందుకు ప్రజలు వాలిపోతున్నారు

**నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు...**

వాహనదారులతో రద్దీగా ఉండే రోడ్లన్నీ ఖాళీ అవుతున్నాయి. ఎండ తీవ్రతకు వాహనదారులు రోడ్డెక్కాలంటే జంకుతున్నారు. మధ్యాహ్నాం రోడ్లపైకి రావాలంటే వాహనదారులు వెనకంజ వేస్తున్నారు. దీంతో రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండలు రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతుండగా మరికొన్ని రోజులు ఎండలు ఇలాగే ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రజలు ఎండలతో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు

# రాజీవ్ గాంధీ సేవలు దేశానికి మార్గదర్శకం

**పరకాల మే 21 (ప్రభాత వార్త )**

భారతరత్న, భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెడ్డి పేర్కొన్నారు. గురువారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సునీల్ కుమార్ మాట్లాడుతూ యువతకు సాంకేతిక విప్లవం అందించడంలో, సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి పునాది వేయడంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన చూపిన దూరదృష్టి నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.దేశం లో సాంకేతిక విప్లవం రావాలని నూతన శకానికి శ్రీకారం చుట్టారన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడన్నారు. అనంతరం మార్కెట్ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, సాంకేతిక (టెక్నాలజీ) రంగానికి బలమైన పునాదులు వేసిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల



రేవంత్ రెడ్డి గొప్ప సంకల్పంతో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో అద్భుతమైన పథకాలను అమలు పరుస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్న ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని అయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నాల గోనాథ్,ఎండీ యాకుబ్ పాషా,మండల అధ్యక్షుడు కోలపాక చందు,మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యాడ శ్రీనివాస్,బండి శ్రీధర్, అల్లె దశరథం,పాలకుర్తి శ్రీనివాస్,సమన్వయ కమిటీ సభ్యులు ఏకు విద్యాసాగర్,బొచ్చు సాల్మాన్,మేరుగు శ్రీశైలం,ఎండీ రంజాన్ ఆలీ,మార్క రఘుపతి,నల్లెల్ల అనిల్,కొక్కిరాల తిరుపతి రావు ,ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమోళి,సోషల్ మీడియా గడ్డం శివకుమార్,ఐలిపెల్లి స్వామి,గొట్టె రమేష్,పసుల శ్రీనివాస్,అజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# భూసార పరిరక్షణతో అధిక దిగుబడులు

**శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్**

**పరకాల మే 21 (ప్రభాత వార్త**

) భూసార పరిరక్షణతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీనివాస్ నాయక్ అన్నారు. పరకాల మండలంలోని కామారెడ్డి పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నాణ్యమైన విత్తన ఉత్పత్తి, భూసార పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన వారోత్సవాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. రైతులు స్వయంగా నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేపట్టే విధానాలు, అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులపై సూచనలు చేశారు. యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న వివిధ విత్తన రకాల వివరాలను తెలియజేశారు. పంటకాలం అనంతరం పంట అవశేషాలను కాల్చివేయకుండా వాటిని సేంద్రీయ కర్బనంగా మార్చి భూసారాన్ని పెంపొందించే బయోచార్ తయారీ, వినియోగ విధానాలపై కూడా రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంట రకాలను మాత్రమే సాగు చేయాలని సూచించారు. విత్తన చట్టంపై అవగాహన కల్పిస్తూ మట్టి పరీక్షల ఆధారంగా యూరియా వినియోగం, నీటి సంరక్షణ, పంటల మార్పిడి, సమగ్ర పురుగు తెగుళ్ల నిర్వహణ, ఆధునిక సాగు పద్ధతులు, దిగుబడి పెంపుకు శాస్త్రీయ విధానాల అమలు వంటి అంశాలను వివరించారు. సమగ్ర చీడపీడల యాజమాన్యంపై రైతులకు అవగాహన కలిగి ఉండాలని పురుగు మందులు, తెగుళ్ల మందులు పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త అరుణ్ కుమార్, మాదారం పిఎసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, ఏఈఓ శైలజ, రైతులు పాల్గొన్నారు

